బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం, 11 నవంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

తాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు



వివరాలు 2లో..



రైతులకు బ్యాంకులు అండగా నిలవాలి!

- పంట రుణాల రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చరింగ్ చేపట్టాలి
- రూ.38,268 కోట్ల రబీ రుణాలు వెంటనే మంజూరు చేయాలి: మంత్రి తుమ్మల





హైదరాబాద్,నవంబర్10: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను ఆర్బీఐ నిబంధనలప్రకారంరీషెడ్యూలింగ్, రీస్ట్రక్చరింగ్ చేయాలని సూచించారు.మంగళవారం రాష్ట్ర స్థాయి బ్యాంకర్లకమిటీ సమావేశంలోమంత్రి మాట్లాడుతూజలాశయాల్లో నీటినిల్వలుతగ్గాయని, భూగర్భ జలాలు పడిపోవడంతో అనేక బోర్లు ఎండిపోయాయని తెలిపారు. ఇప్పటికే 10 నుంచి 15 లక్షల బోరు బావుల్లో నీరు అందని పరిస్థితి ఉందన్నారు. రబీ సీజన్‌కు సంబంధించి బ్యాంకులునిర్దేశించుకున్న రూ.38,268 కోట్ల పంట రుణాలను మంజూరు చేయాలని కోరారు. రుణాల పంపిణీలో ఆశించిన పురోగతి మిగతా 3లో..

హైదరాబాద్ జీఎస్ఐటీఐలో మూడు కీలక మౌలిక వసతులు

- రూ.9.12 కోట్లతో అంతర్జాతీయ వసతి గృహం, జియోఫిజికల్ ల్యాబ్, డిజిటల్ స్టూడియో ఏర్పాటులి
- ప్రారంభించిన కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్

వివరాలు 4లో..

దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలి



- తెలంగాణ ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిచెప్పాలి: మంత్రి వాకిటి శ్రీహరి
- సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణకు నిర్వహణ అవకాశం
- రూ.203 కోట్లతో ఏర్పాట్లు.. రూ.120 కోట్లతో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి
- 11 స్టేడియాలు సిద్ధం.. మరో 5 చోట్ల పనులు

మిగతా 4లో..

భారత్ సమ్మిట్‌కు 70 దేశాల ప్రతినిధులు!

- రేపటి నుంచి హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు
- ప్రజాస్వామ్యం, వాతావరణ మార్పులు, ఏఐపై చర్చలు
- 14న ముగింపు సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగం



న్యూఢిల్లీ, నవంబరు 10: అంతర్జాతీయ సమస్యలకు పరిష్కార మార్గాల అన్వేషణ, వివిధ దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 'భారత్ సమ్మిట్-2026' నిర్వహిస్తోంది. ఈ నెల 12 నుంచి 14 వరకు హైదరాబాద్‌లో జరిగే ఈ సదస్సుకు సుమారు 70 దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విదేశీ వ్యవహా రాల విభాగం చైర్మన్ సల్మాన్ ఖుర్షీద్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సమ్మిట్ వివరాలను వెల్లడించారు. ప్రజాస్వామ్యం, సామాజిక-ఆర్థిక న్యాయం, వాతావరణ మార్పులు, లింగ సమానత్వం, విదేశాంగ విధానం, కృత్రిమ మేధ (ఏఐ), అంతర్జాతీయ సంబంధాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నట్లు సల్మాన్ ఖుర్షీద్ తెలిపారు. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ రైజింగ్

సమ్మిట్‌లో 'తెలంగాణ మిగతా 3లో..

ఆటోమొబైల్, ఈవీ రంగాల్లో భారీ పెట్టుబడులే లక్ష్యం!

- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు సన్నాహాలు
- రేపు మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ భేటీ



హైదరాబాద్, నవంబర్ 10: ఆటోమొబైల్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగాల్లో తెలంగాణను కీలక పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సన్నాహాల్లో భాగంగా ఆటోమొబైల్, ఈవీ రంగాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం సచివాలయంలో జరగనుంది.మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన హైబ్రిడ్ విధానంలో జరిగే ఈ సమావేశానికి సుమారు 25 మంది పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. మిగతా 3లో..

విస్తరిస్తున్న కొత్త కొవిడ్ వేరియంట్

- పలు దేశాల్లో పీజే.2.1 వ్యాప్తి

న్యూఢిల్లీ: కొవిడ్-19 కొత్త వేరియంట్ పీజే.2.1 అనేక దేశాలకు విస్తరించింది. దీనిని మొదట ఈ ఏడాది మే నెలలో కెనడాలోని ఒంటారియోప్రావిన్స్‌లో గుర్తించారు. ఇది ఉత్తర అమెరికా,యూరోప్, ఆసియా, ఓషియా నియాలలో పెరుగుతుండటంతో పరిశోధకులు దీని జన్యు పరమైన మార్పులు,మానవ కణాల్లో చేరే సామర్థ్యం గురించి పరీక్షిస్తున్నారు. గత నెలలో 'ఇన్ఫెక్షన్' జర్నల్‌లో ప్రచురితమైన ప్రాథమిక నివేదిక ప్రకారం, మానవ కణాల్లోకి ప్రవేశించగలిగే సామర్థ్యం పీజే.2.1కు ఎక్కువగా ఉండే అవకాశంఉంది.దీనికి తగిన క్లినికల్ ఆధారాలు ప్రస్తుతం లేవు. ఈ వైరస్ మ్యుటేషన్లకు ప్రత్యేక లక్షణాలను కూడా పరిశోధకులు ఇంకా గుర్తించలేదు. కొవిడ్-19 లక్షణాల మాదిరిగానే జ్వరం, శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్లు కూడా ఉండవచ్చునని, అందువల్ల కేవలం లక్షణాల ఆధారంగా అస్వస్థతకు కారణాన్ని గుర్తించడం సాధ్యం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి అభినందనీయం!



- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం కృషి:
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వివరాలు 4లో..

వెయ్యి గ్రామాలు దాటిన భూ రీసర్వే!



- 416 గ్రామాల్లో సర్వే పూర్తి.. తొలి దశలో 2,720 గ్రామాల ఎంపిక
- రెవెన్యూ రికార్డుల ఆధారంగానే సర్వే నిర్వహించాలి: మంత్రి పొంగులేటి
- నేడు కలెక్టర్లు, ఆర్డీవోలతో ప్రత్యేక సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 10: రాష్ట్రంలో సమగ్ర భూ రీసర్వే వెయ్యి గ్రామాల మైలురాయిని దాటింది. ఇప్పటివరకు 1,000 గ్రామాల్లో సర్వే ప్రారంభం కాగా, 416 గ్రామాల్లో పూర్తయిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ యజమానులకు స్పష్టమైన హక్కులు, కచ్చితమైన సరిహద్దులు కల్పించడమే రీసర్వే లక్ష్యమన్నారు.రాష్ట్రంలోని 10,954 రెవెన్యూ గ్రామాలకు గాను తొలి దశలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో 2,720 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. సర్వేకు ముందు రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటి ఆధారంగానే ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.భూ యజమానుల అభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. పూర్తయిన గ్రామాల్లో భూదార్ నంబర్ల కేటాయింపును వేగవంతం చేయాలన్నారు. రీసర్వే పురోగతి, క్షేత్రస్థాయి సమస్యలపై బుధవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

- సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలి
- డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలి
- నీటిపారుదల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష



హైదరాబాద్, నవంబర్ 10: కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏపీతో వివాదం ఉన్న అన్ని అంశాలపై అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ తర్వాత సుప్రీంకోర్టులో కేసు విచారణకు రానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి న్యాయ నిపుణులతో చర్చించారు.ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఇంజనీర్లను ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రకారం ఏదుల నుంచి డిండి, అచ్చంపేట పథకాలకు నీటిని అందించాలని స్పష్టం చేశారు. ఈ రెండు పథకాలకు అవసరమైన 0.6 టీఎంసీల నీటిని నార్లపూర్ నుంచి ఏదుల వరకు తరలించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఎక్కడ టన్నెల్, ఎక్కడ కాలువ అవసరమో గుర్తించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల విషయంలో తొందర పాటు నిర్ణయాలు మిగతా 3లో..

ఉస్మానియా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- రూ.వెయ్యి కోట్ల హామీ ఏమైంది?
- ఉద్యోగుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు: కల్వకుంట్ల కవిత





హైదరాబాద్, నవంబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొని ఉద్యోగులకు ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అంటేనే ఉద్యమాలకు కేంద్రబిందువని, అలాంటి విశ్వవిద్యాలయంలో 35 ఏళ్లుగా ఉద్యోగుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యోగుల పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1,000 కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని, ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా నాన్ టీచింగ్ ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఉద్యోగుల మిగతా 3లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

తాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు



హైదరాబాద్, నవంబర్ 10: రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అన్నదాతలు సాగు నీటి కష్టాలు కండ్లకు కట్టినట్టుగా చూపించే దృశ్యాలు నెట్టింట తెరపైకి వస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే హైదరాబాద్, సంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో తాగునీటి కోసం చేసేదేమి లేక వాటర్ ట్యాంకర్లు తెప్పించుకుం టున్నారు.తాజాగా తమకు తాను నీరు ఇవ్వాలంటూ నిజామాబాద్ లో ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. తమ తాగునీటి సమస్య తీర్చాలంటూ ప్రజలు నిజామాబాద్ నగర శివారులోని నాగారం ప్రాంతంలో రోడ్డెక్కి ధర్నాకు దిగారు. నాగారం ప్రాంతంలో తాగునీటి సరఫరా లేదని, వారం రోజులుగా నీటి ట్యాంకర్లు కూడా రావడం లేదని గ్రామస్తులు రోడ్డుపై నిరసనకు దిగారు.ఖాళీ బిందెలతో రోడ్డుపై కూర్చొని ఆందోళన చేపట్టారు. తాగునీటి కోసం ఇన్ని రోజులుగా ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సమస్య పరిష్కరిస్తామని నచ్చ జెప్పే ప్రయత్నం చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట రౌండప్ చేస్తోంది.

ఎఫ్ఎంజీ వైద్య విద్యార్థుల పట్ల పోలీసుల దౌర్జన్యం..



హైదరాబాద్, నవంబర్ 10: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తమకు రూ.29 వేలు స్టైఫండ్ ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చినా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ఎఫ్ఎంజీ వైద్యులు నిరసన చేపడుతున్నారని తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం సుప్రీం ఆదేశాలను లెక్కచేయకుండా తమకు కేవలం రూ.5 వేలు మాత్రమే ఇస్తుందని ఎఫ్ఎంజీ వైద్యులు ఇప్పటికే కోఠి కార్యాలయం ఎదుట ఆందోళన చేయగా వారిని అదుపులోకి తీసుకున్నారని తెలిసిందే. ఎఫ్ ఎంజీ డాక్టర్ల నిరసన 34వ రోజు కొనసాగు తుంది.కోఠిలోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎదుట నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థుల పట్ల ఆర్మీ పోలీసులు కర్కశంగా ప్రవర్తించారు. తమ డిమాండ్‌ను అమలు చేయాలని నిరసన చేస్తున్న వైద్య విద్యార్థులను బలవంతంగా ఈడ్చుకెళ్లి వ్యాన్లలో ఎక్కించారు. ఈ దృశ్యాలు కాంగ్రెస్ సర్కార్ వ్యవహారశైలిని మరోసారి కండ్లకు కట్టినట్టు చూపిస్తున్నాయి.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అందరిలానే తమకు నెలకు రూ.29,792 స్టైపెండ్‌తో పాటు జనవరి 2026 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని వైద్య విద్యార్థులు 34 రోజులుగా నిరసన చేస్తున్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పిన రేవంత్



మాజీ ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి: ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పిన కేడీ సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కేడి పాలన రాజ్యమేలుతుంది. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే.. రేవంత్ లాగు తడుస్తదన్నారు. మూడేళ్ల నుండి ఒక్క పిల్లర్ను రిపేర్ చెయ్యలేని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు.మంత్రుల నియోజకవర్గాల్లోనే కరువు మండలాలు ఉన్నాయా? రాష్ట్రంలో మరెక్కడా లేవా అని ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఒక్క మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ఎంపిక చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీనాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

కీచక వైస్ చాన్సలర్ మీద చర్యలు తీసుకోవాలి



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, నవంబర్ 10: రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో మహిళా ప్రొఫెసర్లను వేధించిన కీచక వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళా ప్రొఫెసర్లను పరామర్శించి నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులకు మద్దతు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సమ్మక్క సాగర్ డీపీఆర్‌కు కేంద్రం బ్రేక్!

- సమగ్ర వివరాలేవీ? సమ్మక్క సాగర్ డీపీఆర్‌పై కేంద్రం అభ్యంతరాలు
- పూర్తి వివరాలు లేవంటూ డీపీఆర్‌ను వెనక్కి పంపిన కేంద్ర జలవనరుల శాఖ..
- ప్రాజెక్టు పనులు పూర్తయినా కొరవడిన కీలక అనుమతులు..



బలగం టీవీ బ్యూరో హైదరాబాద్

తెలంగాణ సాగునీటి ప్రయోజనాలకు మరోసారి ఆటంకం ఎదురైంది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపం కారణంగా సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల శాఖ వెనక్కి పంపినట్లు సమాచారం. ప్రాజెక్టుకు సంబంధిం చిన పూర్తి వివరాలు సమర్పించకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం సుమారు రూ.9,257 కోట్ల వ్యయంతో సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేసింది. అయితే ప్రాజెక్టు కింద ఎంత భూమి సాగులోకి వస్తుంది, ఎంతమంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది తదితర కీలక వివరాలను డీపీఆర్‌లో సమగ్రంగా పొందుపరచకపోవడంతో కేంద్రం అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) తీసుకొస్తే ప్రాజెక్టుకు పూర్తి స్థాయి క్లియరెన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్రం గతంలో స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే ముంపు ప్రాంతాలకు సంబంధించి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలు, డిమాండ్ల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు తగిన పురోగతి సాధించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.మూడేళ్లుగా కీలక అంశాల పరిష్కారం పెండింగ్‌లో ఉండటం, మరోవైపు డీపీఆర్‌లో అవసరమైన వివరాలు సమగ్రంగా పొందుపరచకపోవడం ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియపై ప్రభావం చూపినట్లు చర్చ జరుగుతోంది.ఈ పరిణామాలపై పలువురు నిపుణులు, తెలంగాణ సాగునీటి ప్రయోజనాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చూపాలని అభిప్రాయపడుతున్నారు. ఏపీకి ప్రయోజనం చేకూర్చే అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ప్రభుత్వాల అధికారిక వివరణ రావాల్సి ఉంది.

కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్లతో

13 కీలక ప్రాజెక్టులకు శ్రీకారం



బలగం టీవీ, కొడంగల్:

కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రితనపర్యటన మూడో రోజున రూ.9,053.48 కోట్ల అంచనా వ్య యంతో చేపట్ట నున్న 13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.వీటిలో ప్రధానంగా రహ దారులు, సాగు నీరు, విద్య, వ్యవసాయం, రవాణా, నైపుణ్యా భి వృద్ధి, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు పెద్దపీట వేస్తూ కొడంగల్ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశా నిర్దేశం చేశారు.మౌలిక వసతుల విస్తరణతో పాటు విద్య, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో అవకా శాలను పెంపొందించేలాచేపట్టిన ఈప్రాజెక్టులు నియో జక వర్గభవిష్యత్ అభివృద్ధికి కీలకంగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనుల వివరాలు కొత్వాల్ గూడ నుంచి నాచారం వరకు రూ. 5,060 కోట్లతో రేడియల్ రోడ్డు -2 నిర్మాణం.

ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ. 1,410 కోట్లతో 223 కొత్త బీటీ రహదారులు, అసంపూర్తి రహదారుల పనులు. రూ.2,100 కోట్లతో మక్తల్-నారాయణపేట్-కొడంగల్ లిఫ్ట్ MNKLIS) రెండో దశ పనుల ప్రారంభం. విద్యా రంగంలో రూ. 118.80 కోట్లతో 10 తెలం గాణ పబ్లిక్ స్కూళ్లు, రూ. 123 కోట్లతో కొడం గల్‌లో వ్యవసాయ కళాశాల నిర్మాణం. రూ. 41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్లు, రూ. 20 కోట్లతో మద్దూరులో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (NAC) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్. రూ. 20 కోట్లతో సమీ కృత డివిజనల్ కార్యాలయ సముదాయం. రూ. 59.30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు. తిమ్మారెడ్డిపల్లిలో రూ. 4.45 కోట్లతో గురులోక మసంద్ ప్రభు మందిరం అభివృద్ధి. కొడంగల్‌లో రూ. 5.10 కోట్లతో నిరంజన్ మఠం అభివృద్ధి పనులు.హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ. 10 కోట్లతో పర్యాటక హోటల్ నిర్మాణం.రూ. 81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం.

రాహుల్ గాంధీ పొలిటికల్ రీలాంచ్‌కు తెలంగాణ అడ్డా కాదు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తీవ్ర విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 10:

రాహుల్ గాంధీ రాజకీయ పునరాగమనం కోసం తెలంగాణను వేదికగా మార్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విమర్శించారు. విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమ స్యలను పరిష్కరించడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రాహుల్ గాంధీ సభలు, కార్యక్రమాల కోసం ప్రజాధనాన్ని ఖర్చు చేయడానికి సిద్ధమవుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు చెల్లించడానికి, ఎన్నికల హామీలు అమలు చేయడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం.. రాహుల్ గాంధీ కార్యక్రమాల కోసం మాత్రం భారీగా నిధులు ఎలా సమకూరుస్తోందని ప్రశ్నిం చారు. తెలంగాణ ప్రజల పన్నుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించాలే తప్ప రాజకీయ ప్రయోజనాల కోసం ఖర్చు చేయకూడదని అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో సుమారు 40 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామచందర్ రావు పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ అమలు కావడం లేదని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఆశించిన స్థాయిలో నోటిఫికేషన్లు రావడం లేదని విమర్శించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు అందించాల్సిన రైతు భరోసా నిధులు సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను చెల్లించాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షన్, ఇతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం.. రాహుల్ గాంధీ కార్యక్రమాలకు వందల కోట్లు ఎక్కడి నుంచి తీసుకొస్తోందని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రయోజనాల కంటే గాంధీ కుటుంబ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును రాజకీయ కార్యక్రమాల కోసం వినియోగించడాన్ని నిలిపివేయాలని రామచందర్ రావు కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ నియామకాల హామీలను అమలు చేయాలని, రైతు భరోసా నిధులు జమ చేయాలని, ఉద్యోగుల డీఏ, పదవీ విరమణ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి రాజకీయ ప్రయోగశాల కాదని, ప్రజల పన్నుల ద్వారా సమకూరే ప్రతి రూపాయి రాష్ట్ర ప్రజల సంక్షేమానికే ఖర్చు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

జనవరిలో అల్వాల్ టిమ్స్ ప్రారంభం : దామోదర



హైదరాబాద్, నవంబర్ 10: అల్వాల్ టిమ్స్ పనులను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసి జనవరిలో దవాఖానను అందుబాటులోకి తీసుకొస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. దవాఖాన పనులు 95శాతానికి పైగా పూర్తయ్యాయని మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ ఖర్చుతో బర్త్ డే వేడుకలు



రేవంత్ రెడ్డి ఒక్కడే ఉంటారేమో : నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 10: రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 8న పుట్టిన రోజు జరుపుకున్నారని తెలిసిందే. అయితే వ్యక్తిగత కార్యక్రమాన్ని ప్రభుత్వ ఖర్చుతో జరుపుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఖర్చుతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న ముఖ్యమంత్రి బహుశా రేవంత్ రెడ్డి ఒక్కడే ఉంటాడేమోనన్నారు.రేవంత్ రెడ్డి పుట్టినరోజు జరుపుకోవడం ఎవరికేమి ఇబ్బంది లేదు.. ఆలస్యంగా మేం కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. కానీ ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటైన వేదికల మీద తమ వేడుకలు చేసుకోవడం, రాజకీయాలు మాట్లాడటం, అది కూడా ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష పార్టీ నాయకులను దూషించడం రేవంత్ రెడ్డికే చెల్లిందన్నారు.

పోలీస్ క్వార్టర్స్‌లో మహిళా హోంగార్డు దారుణ హత్య



నల్లగొండ,నవంబర్ 10: నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్ క్వార్టర్స్‌లో మహిళా హోంగార్డు మెహబూబ్ బీ దారుణ హత్యకు గురయ్యారు. హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న మెహబూబ్ బీని భర్త సతీష్ గొంతు నులిమి హత్య చేసినట్లు ప్రాథమిక నమాచారం.ఇద్దరికి కులాంతర వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

ఏసీబీకి చిక్కిన భైంసా మునిసిపల్ కమిషనర్



హైదరాబాద్, నవంబర్ 10: నిర్మల్ జిల్లా భైంసా మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాదవ్ సంతోష్ రూ.50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. భైంసా మునిసిపాలిటీలో చేపట్టిన సివిల్ పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 2.63 లక్షల బిల్లు విడుదల చేసేందుకు డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఓ హోటల్ సమీపంలో లంచం తీసుకుంటుండగా సంతోష్‌ను పట్టుకున్నారు.గతంలోనూ నిందితుడు రూ.6.40 లక్షల బిల్లు విడుదల చేయడానికి ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 వేలు తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మిగిలిన బిల్లు క్లియర్ చేయడానికి మరో రూ.50 వేలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిందితుడి కారులోని డ్యాష్‌బోర్డులో రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. సంతోష్‌ను అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ పి.మధు తెలిపారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

సంపాదకీయం

రైతులకు బ్యాంకులుఅండగా నిలవాలి!

లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.తక్కువ నీటితో సాగు చేసే పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులకు విరివిగా రుణాలు అందించాలని కోరారు. ఆయిల్‌పామ్, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, పశుపోషణ వంటి అనుబంధ రంగాలకు కూడా ఆర్థిక సహకారం అందించాలన్నారు.రైతులు తిరిగి సాగు చేపట్టి ఆదాయం పొందే వరకు బ్యాంకులు అండగా నిలవాలని, ప్రభుత్వ శాఖలు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

భారత్ సమ్మిట్‌కు70 దేశాల ప్రతినిధులు!

రైజింగ్' పేరుతో ప్రత్యే క సెషన్లు నిర్వహించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షే మం, పట్టణీకరణ, సంస్కృతి, క్రీడా రంగాల్లో రాష్ట్ర ప్రగతిని అంతర్జాతీయ ప్రతినిధులకు వివరిం చనున్నట్లు తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ ద్వారా పెట్టుబడులను ఆకర్షించే అం శాలను కూడా ప్రస్తావించను న్నారు.ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వా నించినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. 14న ముగింపు కార్యక్రమంలో రాహుల్ గాంధీ ప్రసంగించనున్నారు. అనంతరం గిగ్ వర్కర్లతో సమావేశమై ఢిల్లీకి తిరుగు ప్రయాణ మవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఆటోమొబైల్, ఈవీ రంగాల్లో భారీ పెట్టుబడులే లక్ష్యం!

రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ ప్రణా ళికలపై చర్చించనున్నారు.ఈవీ తయా రీ, బ్యాటరీ టెక్నాలజీ, ఛార్జింగ్ మౌలిక సదు పాయాలు, క్లీన్ మొబిలిటీ వంటి అంశా లపై సూచనలు స్వీకరిం చనున్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో కంపెనీల భాగస్వామ్యం, ఇన్వెస్ట్ మెంట్ ఎక్స్‌పో నిర్వహణపైనా చర్చించను న్నారు. కొత్త పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా సమావేశం జరగనుంది.

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సమస్యలపై గవర్నర్ వెంటనే స్పందించాలని కోరారు. విశ్వవిద్యాల యాలు స్వతంత్రంగా పనిచేయాల్సి ఉండగా, రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇప్పటికే పనిచేస్తున్న టైమ్ స్కేల్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చకుండా కొత్త నియామకాల గురించి మాట్లాడటం సరికాదన్నారు. ముందుగా ప్రస్తుత ఉద్యోగుల సంక్షే మంపై దృష్టి పెట్టాలని సూచించారు.నాన్ పర్మినెంట్ ఉద్యోగుల కోసం పర్మినెంట్ ఉద్యోగులు పోరాటం చేయడం అభినందనీయమని, వారికి సెల్యూట్ చేస్తున్నానని కవిత అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ఈపీఎఫ్, ఇతర ప్రయోజనాలను సక్రమంగా అందించాలని, చనిపోయిన టైమ్ స్కేల్, కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ మనోహర్‌ను సహేతుకమైన కారణాలు లేకుండా సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ, ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విశ్వవిద్యాలయ ప్రయోజనాలను కాపాడాల్సిన వైస్ ఛాన్సలర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వంతో చర్చించి నిధులు తీసుకురావాల్సిన బాధ్యత వీసీపై ఉందని పేర్కొన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్థను రద్దు చేసి అర్హులైన వారిని క్రమబద్ధీకరించాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఈహెచ్ఎస్ వైద్య సదుపా యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఏటా చెల్లించాల్సిన బకాయిలను క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. స్థానికులకు 85 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే నిబంధన అమలుపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలుపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపజేయాలని, ఆ తర్వాత నియమితులైన వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆరు యూనియన్లు కలిసి జేఏసీగా ఏర్పడి చేస్తున్న ఉద్యమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తమ పార్టీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఉన్న శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్‌కు ఉద్యోగులు, విద్యార్థులు మద్దతు ఇవ్వాలని కవిత కోరారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

తీసుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న రెండు టీఎంసీల నీటినే తరలించలేని పరిస్థితి ఉన్నందున అదనపు టీఎంసీ పనుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ముందుగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించి, భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందడంతో పాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

జానయ్యపై చర్యలకు జాప్యమెందుకు?

- మహిళా ప్రొఫెసర్లను వీసీ వేధిస్తున్న ఉదంతంపై సీఎం స్పందించాలి
- ఆరోపణలపై విచారణ జరిపించాలి
- మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీత డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 10: లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆచార్య జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్యను వెంటనే విధుల నుంచి తొలగించాలని మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని, వేధింపుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై అసభ్యంగా వ్యవహరించిన వీసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణమం తా బాధితురాలైన అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మద్దతుగా బీఆర్ఎస్, ఏబీవీపీ, వర్సిటీ విద్యార్థులు, ప్రజాసంఘాలు, అధ్యాపకులు, వివిధ విద్యా ర్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగాయి.ఇప్పటివరకు వీసీపై చర్యలు తీసుకోకపోవడమేందని మండిపడ్డారు. అరాచక వీసీని విధుల నుంచి తొలగించాలని విద్యార్థులు నినదించారు. వీసీ మద్దతుదారులు కొందరు అక్కడే కలియదిరుగుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశారు. రేవంత్‌రెడ్డి పాలన లో మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ కరువైంద ని, గవర్నర్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి 16రోజులైనా స్పందించకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థి సం ఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. వీసీని వెంటనే తొలగించి, బాధితురాలికి న్యాయం చేయాలని తెలంగాణ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా), విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర విద్యార్థి సంఘాలు నిరసన తెలిపాయి.

నిడమనూరు గురుకులంలో అరాచక పర్వం

- బాలికల పట్ల పారిశుద్ధ్య కార్మికుడి అసభ్య ప్రవర్తన
- కొంతకాలంగా కొనసాగుతున్న వ్యవహారం
- ప్రిన్సిపాల్‌ను నిలదీసిన విద్యార్థినుల తల్లిదండ్రులు
- ఆపై పోలీసులకు ఫిర్యాదు.. విచారణకు కలెక్టర్ ఆదేశం
- నిందితుడిని అరెస్ట్ చేసిన కనగల్ పోలీసులు



నల్లగొండ, నవంబర్ 10 : నల్లగొండ జిల్లా కనగల్ మండలం ఎస్ఎల్‌బీసీ వద్ద ఉన్న నిడమనూరు మండలానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో అత్యంత అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. పాఠశాలలోని పారిశుద్ధ్య కార్మికుడు బాలికల పట్ల కొంతకాలంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇదే విషయమై మంగళవారం విద్యార్థినుల తల్లిదండ్రుల ప్రిన్సిపాల్‌ను నిలదీసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థినుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. గురుకుల పాఠశాలలో దినేశ్ అనే వ్యక్తి తాత్కాలిక ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్మికుడుగా పనిచేస్తున్నాడు.ఇతడు కొంతకాలంగా విద్యార్థులను తాకరాని చోట తాకుతూ, బాత్రూమ్‌లోకి లాకెళ్లి తలుపులు వేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. ఇదే విషయాన్ని విద్యార్థినులు ఐదు నెలల క్రితం ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ సదరు కార్మికుడిని హెచ్చరించినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. కాగా విద్యార్థినులు దీపావళి సెలవులకు ఇంటికి వెళ్లినప్పుడు విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పారు. వారి తల్లిదండ్రులు మంగళవారం పాఠశాలకు వచ్చి ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ఆ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ దృష్టి వెళ్లగా వారి ఆదేశాల మేరకు ఆర్డీవో అశోక్‌రెడ్డి, కనగల్ సీఐ రాము పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు కార్మికుడి దినేశ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ తెలిపారు.

జి.ఓ. 259 సవరించాలి.. బోరుబావుల రంగాన్ని ఆదుకోవాలి!

- పాత బోర్లకు ఉచిత రిజిస్ట్రేషన్.. 300 అడుగుల వరకు తవ్వకాలకు అనుమతివ్వాలి
- రిగ్ వాహనాల వేధింపులు, సీజ్‌లు నిలిపివేయాలి
- తెలంగాణ రిగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్కు అంజిరెడ్డి



హైదరాబాద్, నవంబర్ 10: బోరుబావుల తవ్వకాల రం గాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించి, ఈ రంగంపై ఆధార పడిన వేలాది మంది కార్మికుల ఉపాధిని కాపాడాలని తెలం గాణ రిగ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ప్రభు త్వం జారీ చేసిన జి.ఓ. నంబర్ 259ను సవరించి, ఆచ రణ సాధ్యమైన నిబంధనలు అమలు చేయాలని అసోసి యేషన్ అధ్యక్షుడు ము స్కు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. నర్సిరెడ్డి విజ్ఞప్తి చేశారు.సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బోరుబావుల తవ్వకాలపై ఆంక్షల కార ణంగా రిగ్ కార్మికులు, డ్రైవర్లు, వాల్వ్ కార్మికులు, మేసన్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రంగం స్తంభిస్తే నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.గతంలో తవ్విన బోర్లకు ఎలాంటి జరిమానాలు లేకుండా ఉచిత రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించాలని కోరా రు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో అనుమ తులు మంజూరు చేయాలని, గడువులోగా అనుమతి ఇవ్వకపోతే డీమ్డ్ అప్రూవల్ విధానం అమలు చేయాలని సూచించారు. ఎండిపోయిన బోర్లకు తిరిగి తవ్వకాలు చేపట్టేందుకు సరళమైన ఆన్‌లైన్ విధానం తీసుకురావాలని, 300 అడుగుల వరకు బోర్లు వేసేందుకు అనుమతులు కల్పించాలని కోరారు.సరైన అనుమతులు, పర్మిట్లు ఉన్న రిగ్ వాహనాలను అకారణంగా అడ్డుకోవడం, వేధించడం, సీజ్ చేయడం నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ జలాల పరిరక్షణకు ప్రభుత్వానికి సహకరిస్తామని, పర్యావరణ పరిరక్షణతో పాటు కార్మికుల ఉపాధికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జి.ఓ. 259లో మార్పులు చేసి తమ రంగాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

వెయ్యి గ్రామాలు దాటిన సమగ్ర భూ రీసర్వే!

- 416 గ్రామాల్లో సర్వే పూర్తి.. భూదార్ కేటాయింపునకు వేగం
- భూ యజమానుల అభ్యంతరాలకు అవకాశం కల్పించాలి: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, నవంబర్ 10: తెలంగాణలో చేపట్టిన సమగ్ర భూ రీసర్వే వెయ్యి గ్రామాల మైలురాయిని దాటింది. ఇప్పటి వరకు 1,000 గ్రామాల్లో సర్వే ప్రారంభం కాగా, 416 గ్రామాల్లో పూర్తయిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి వెల్లడించారు.మంగళవారం సచివాల యంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీ క్షలో ఆయన మాట్లాడుతూ.. భూ యజమా నులకు స్పష్టమైనహక్కులు, కచ్చితమైన సరిహ ద్దులు కల్పించడమే రీసర్వే లక్ష్యమన్నారు. తొలి దశలో హైదరా బాద్ మినహా 32 జిల్లాల్లో 2,720 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు.సర్వేకు ముందు రెవె న్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిం చాలని అధికా రులను ఆదేశించారు. సర్వే పూర్త య్యాక భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, అభ్యంత రాలు స్వీకరించాలని సూచించారు. చిన్న పొర పాటు కూడా భవిష్యత్తులో భూ వివాదా లకు దారి తీయకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూదార్ నంబర్ల కేటా యింపును వేగవంతం చేయాలని ఆదేశిం చారు. ఈ అంశాలపై బుధవారం కలెక్టర్లు, అదనపు కలె క్టర్లు, ఆర్డీవోలు, సర్వే అధికారులతో ప్రత్యేక వీడి యోకా న్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

విమాన టికెట్లకు రెక్కలు..



- ప్రయాణికులపై భారం!
- కొన్ని మార్గాల్లో 50--68 శాతం వరకు పెరిగిన ధరలు
- ఇంధన వ్యయాలు, సర్వీసుల కోత, పండుగ రద్దీ ప్రభావం

న్యూఢిల్లీ, నవంబర్ 10 : దేశవ్యాప్తంగా విమాన టికెట్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇంధన ధరల పెరుగుదల, విమాన సర్వీసుల తగ్గింపు, పండుగ రద్దీ కారణంగా కొన్ని ప్రధాన మార్గాల్లో చార్జీలు 50 నుంచి 68 శాతం వరకు ఎగబాకాయి.ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు పెరగడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం విమానయాన సంస్థల నిర్వహణ వ్యయాలను పెంచుతున్నాయి. మరోవైపు పండుగ సెలవులు ముగియడంతో నగరాలకు తిరిగి వచ్చే ప్రయాణికుల సంఖ్య పెరిగింది. సీట్లకు డిమాండ్ అధికం కావడంతో టికెట్ల ధరలు పెరిగాయి.విమాన చార్జీల నియంత్రణ, ధరల పారదర్శకతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొస్తున్నట్లు సమాచారం. అసాధారణ పరిస్థితుల్లో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చార్జీల విషయంలో జోక్యం చేసుకునే అవకాశం కల్పించేలా నిబంధనలు రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నట్లు సమాచారం.

పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ..



- స్టడీ మెటీరియల్ పంపిణీ
- పట్టుదలతో చదివి పోలీస్ ఉద్యోగాలు సాధించాలి:
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం: పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధ మవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేం దుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ, సింగరేణి సంస్థ సంయుక్తంగా ఉచిత శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ శిక్షణ తరగతులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హాజరై అభ్యర్థు లకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లా డుతూ పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న ఉచిత శిక్షణ అవకాశాన్ని అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణలో అధ్యాపకులు అందించే విలువైన సూచనలు, సలహాలను పాటిస్తూ ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని తెలిపారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సమయపాలన ఎంతో అవసరమని, ప్రతిరోజూ నిర్దిష్ట సమయాన్ని చదువుకు కేటాయిస్తూ నిరంతరం సాధన చేయాలని సూచించారు. అభ్యర్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెను కడుగు వేయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించి జిల్లా పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. పోలీస్ శాఖ, సింగరేణి సంస్థ సంయుక్తంగా చేప ట్టిన ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పలువురు అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, ఆర్ఐ ఆపరేషన్స్ బి. రవి, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, అధ్యాపక బృందం, పోలీస్ అధికారులు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

దీపావళి తర్వాత విమాన చార్జీల మోత!

- చెన్నైకి పెరిగిన ప్రయాణికుల రద్దీ.. కొన్ని మార్గాల్లో మూడు రెట్ల ధరలు
- సేలం-చెన్నై టికెట్ రూ.3,832 నుంచి రూ.13,098కు పెంపు



న్యూఢిల్లీ, నవంబర్ 10 : దీపావళి సెలవులు ముగియడంతో సొంతూళ్ల నుంచి చెన్నైకి తిరిగివస్తున్న ప్రయాణికులతో విమానాశ్రయంలో రద్దీ పెరిగింది. ప్రయాణికుల డిమాండ్ అధికం కావడంతో విమాన టికెట్ల ధరలు భారీగా పెరిగాయి. కొన్ని మార్గాల్లో సాధారణ ధరలతో పోలిస్తే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారు.సాధారణంగా రూ.3,832గా ఉండే సేలం--చెన్నై టికెట్ ధర రూ.13,098కు చేరింది. తిరుచ్చి--చెన్నై టికెట్ రూ.4,954 నుంచి రూ.14,666కు, తూత్తుకుడి--చెన్నై టికెట్ రూ.7,045 నుంచి రూ.17,639కు పెరిగింది. మధురై--చెన్నై టికెట్ ధర రూ.4,673 నుంచి రూ.11,877కు చేరింది.ఢిల్లీ--చెన్నై టికెట్ రూ.10,167 నుంచి రూ.15,100కు, ముంబై--చెన్నై టికెట్ రూ.6,160 నుంచి రూ.11,808కు పెరిగింది. బస్సులు, రైళ్లలోనూ రద్దీ పెరగడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని చార్జీలు భారీగా పెంచడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయాలకు అతీతంగా.. సోనియా అంతరంగ ఆవిష్కరణ!

- 'బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథ విడుదల
- 544 పేజీల పుస్తకంలో కుటుంబ జీవితం, రాజీవ్‌తో అనుబంధం



న్యూఢిల్లీ, నవంబర్ 10 : కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రచించిన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' నవంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. 544 పేజీలతో రూపొందిన ఈ పుస్తకాన్ని హార్పర్‌కాలిన్స్ ఇండియా ప్రచురిం చింది.తన ఆత్మకథ రాజకీయ ప్రయో జనాల కోసం రాసింది కాదని, వ్యక్తిగత జీవిత అనుభవాల ఆవిష్కరణ అని సోనియా స్పష్టం చేశారు. ఇటలీలో బాల్యం, రాజీవ్ గాంధీతో పరిచయం, ప్రేమ, వివాహం, కుటుంబ జీవితం, భారత్‌లో గడిపిన ఐదు దశాబ్దాల అనుభవాలను ఇందులో వివరించారు.దివంగత భర్త రాజీవ్ గాంధీని గుర్తుచేసుకుంటూ ఆయన సౌమ్యమైన వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రేమ, కర్తవ్యం, నష్టం, ఆత్మీయత కోసం సాగిన ప్రయాణంగా తన పుస్తకాన్ని అభివర్ణించారు.ఈ పుస్తకం విడుదల నేపథ్యంలో సోనియా ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వేదికల్లో అధికారిక ఖాతాలను ప్రారంభించారు. మరోవైపు పుస్తకంలోని రాజకీయ అంశాలపై బీజేపీ నేతలు విమర్శలు చేయగా, కాంగ్రెస్ వర్గాలు వ్యక్తిగత అనుభవాల ఆవిష్కరణగా అభివర్ణిస్తున్నాయి.

రాహుల్‌గాంధీతో మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ

భారత్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం



హైదరాబాద్, నవంబర్ 10: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యా రు. హైదరాబాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానించారు. అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరాన్ని రాహుల్‌కు వివరించినట్లు తెలిపారు. నవంబర్ 13,14 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌కు రాహుల్ వస్తున్నట్లు తెలిపారు.

రైలు కార్యకలాపాల భద్రతపై
దక్షిణ మధ్య రైల్వే జీఎం సమీక్ష

- ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతపై ప్రత్యేక దృష్టి..
- పండుగ రద్దీకి ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశం



హైదరాబాద్, నవంబర్ 10

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైలు కార్యకలాపాల భద్రతను మరింత పటిష్టం చేయడంపై జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో వివిధ శాఖల ప్రధానాధిపతులతో కలిసి జోన్‌వ్యాప్తంగా భద్రతా అంశాలపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలో భద్రతా చర్యల అమలు, నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లపై జనరల్ మేనేజర్ సమీక్షించారు. ట్రాక్‌ల భద్రతను పటిష్టం చేసేందుకు పాయింట్లు, క్రాసింగ్‌లు, భద్రతా పరికరాలు, అలారం వ్యవస్థలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రైల్వే పట్టాల వెంట సిగ్నళ్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం, కొమ్మలను కత్తిరించే పనులను వేగవంతం చేయాలని సూచించారు.పండుగల నేపథ్యంలో ప్రధాన రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు అధికారులు, సూపర్‌వైజర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రయాణికుల డిమాండ్, రాకపోకల సరళిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట అదనపు ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. కమ్యూనికేషన్, సిగ్నలింగ్ వ్యవస్థల్లో తలెత్తే వైఫల్యాలపై సమగ్ర విచారణ జరపాలని జీఎం సూచించారు. సమస్యలకు గల మూల కారణాలను గుర్తించి, అవి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని చెప్పారు. తరచూ తలెత్తుతున్న సమస్యలను విశ్లేషించి, అవసరమైన సిబ్బందికి కౌన్సెలింగ్‌తో పాటు తగిన మార్గదర్శకత్వం అందించాలని ఆదేశించారు. రైల్వే ట్రాక్‌లపై లోహపు వస్తువులు, రాళ్లు తదితరాలను ఉంచడం వంటి దుశ్చర్యలను అరికట్టేం దుకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఇటువంటి చర్యలు రైళ్ల సురక్షిత ప్రయాణానికి ముప్పుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. మారుతున్న భద్రతా నిబంధనలు, కార్యాచరణ విధానాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు ఎప్పటికప్పుడు పునశ్చరణ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని జనరల్ మేనేజర్ ఆదేశించారు.



జర్నలిస్టుల సంక్షేమానికి
టీయూడబ్ల్యూజే కృషి అభినందనీయం!

- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం కృషి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- వికారాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే మహాసభలో ప్రసంగం



హైదరాబాద్, నవంబర్ 10: జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) దశాబ్దాలుగా చేస్తున్న కృషి అభినందనీయమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం వికారాబాద్‌లోని సత్యభారతి ఫంక్షన్ హాలులో నిర్వహించిన టీయూడబ్ల్యూజే జిల్లా తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిజం వృత్తి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మీడియా సంస్థలు, జర్నలిస్టులపై ఉందన్నారు. సంచలనాలు, కల్పిత వార్తలకు దూరంగా వృత్తి విలువలను పాటిస్తూ వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందించామని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

సభకు గౌరవ అతిథిగా హాజరైన టీయూడ బ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు వృత్తిపరమైన నైతిక విలువల పెంపునకు తమ సంఘం 75 ఏళ్లుగా కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టులకు ప్రస్తుతం అందుతున్న అనేక సౌకర్యాలు సంఘం పోరాటాల ఫలితమేనని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ద్వారా అందించే తక్షణ సాయాన్ని రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచాలని, మృతుల భార్యలకు ఐదేళ్లపాటు అందించే నెలవారీ పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని కోరారు.ఈ మహాసభలో శాసనమండలి చీఫ్ విప్‌పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్స న్ గడ్డం అనన్య, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయూ జాతీ య ఉపాధ్యక్షుడు వై.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు సుమారు 300 మంది జర్నలిస్టులు హాజరయ్యారు.



యంగ్ ఇండియా పోలీస్
స్కూల్‌కు రూ.50 లక్షల విరాళం

- దాతలు ముందుకు రావడం సంతోషకరం: డీజీపీ సీవీ ఆనంద్
- పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి చేయూత:
- ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, నవంబర్ 10:

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ పార్ట్‌నర్ డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి రూ.50 లక్షల విరాళం అందించారు. మంగళవారం మైండ్‌స్పేస్ లోని పెరెల్ క్లబ్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు విరాళం చెక్కును అందజేశారు. ఈ విరాళాన్ని పాఠశాలలో తరగతి గదులు, సైన్స్, టెక్నాలజీ ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల అభివృద్ధికి వినియోగించను న్నారు. పోలీసు సిబ్బంది పిల్లలతోపాటు సాధారణ ప్రజల కుటుంబాలకు చెందిన పిల్లలకు కూడా సమాన ప్రాతిపదికన నాణ్యమైన విద్య అందించడమే ఈ పాఠశాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.విరాళం అందించిన డాక్టర్ శ్రీనివాసరెడ్డిని డీజీపీ సీవీ ఆనంద్ అభినందించారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలను నెలకొల్పేందుకు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు, దాతలు ముందుకొచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఇతర రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పించేలా పాఠశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోలీసులంటే తనకు ఎంతో గౌరవమని, సమాజ భద్రత కోసం వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందించినట్లు తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, ఎస్ఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐటీ రంగ సంస్థలు, ఆర్టీసీ, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జీఎస్ఐటీఐలో
మూడు కీలక మౌలిక వసతులు

- రూ.9.12 కోట్లతో అంతర్జాతీయ వసతి గృహం, జియోఫిజికల్ ల్యాబ్, డిజిటల్ స్టూడియో ఏర్పాటు
- ప్రారంభించిన కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్





హైదరాబాద్, నవంబర్ 10:

హైదరాబాద్ బండ్లగూడ –నాగోల్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థ (జీఎస్ఐటీఐ)లో మూడు ప్రధాన మౌలిక వసతులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం ప్రారంభించారు. అంతర్జాతీయ వసతి గృహం (నలంద, తక్షశిల), అధునాతన జియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్ ల్యాబొరేటరీ, డిజిటల్ స్టూడియోలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనలో ఖనిజ, మైనింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 176 ఏళ్ల చరిత్ర కలిగిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా భూగర్భ సర్వేలు, ఖనిజ అన్వేషణలో విశేష సేవలందించిందని పేర్కొన్నారు. దేశ ఖనిజ భద్రతను బలోపేతం చేసేందుకు కీలక ఖనిజాలు, అరుదైన మూలకాల అన్వేషణను వేగవంతం చేయాలని జీఎస్ఐ అధికారులకు సూచించారు. విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఖనిజ నిక్షేపాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఖనిజ అన్వేషణ, బ్లాకుల గుర్తింపు, వేలం ప్రక్రియలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జియోలాజికల్ పరిశోధనల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో సహకారాన్ని పెంచుకోవాలని అన్నారు. భూగర్భ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. దేశ విద్యుత్ అవసరాలను తీర్చడంలో బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఉందన్నారు. ఖనిజ వనరులను సమర్థంగా అన్వేషించి వినియోగించు కోవడంతో పాటు అధునాతన సాంకేతికతను స్వీకరించాలని సూచించారు. జీఎస్ఐటీఐ సేవలను ప్రశంసిస్తూ శాస్త్రవేత్తలు, పరిశోధకులు జాతీయ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.


మూడు మౌలిక వసతుల వివరాలు

అంతర్జాతీయ వసతి గృహం:

జీఎస్ఐ రూ.4.27 కోట్లతో నిర్మించిన ఈ వసతి గృహంలో 32 ఆధునిక సూట్లు, భోజనశాల, వ్యాయామశాల, మినీ లైబ్రరీ, వినోదం, లాండ్రీ సదుపాయాలు ఏర్పాటు చేశారు. విదేశీ శిక్షణార్థులకు వసతి కల్పించడంతో పాటు అంతర్జాతీయ సహకారానికి ఇది దోహదపడనుంది.లిజియోఫిజికల్ డేటా ప్రాసెసింగ్ ల్యాబొరేటరీ: రూ.4.55 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ ప్రయోగశాలలో 25 అత్యాధునిక కంప్యూటర్లు, ఆధునిక సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉన్నాయి. ఖనిజ అన్వేషణకు సంబంధించిన డేటా విశ్లేషణ, మోడలింగ్, ప్రాసెసింగ్‌కు వీటిని వినియోగించను న్నారు.లిడిజిటల్ స్టూడియో:లి రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన ఈ స్టూడియో ద్వారా మిషన్ కర్మయోగిలో భాగంగా ఐజీపోటీ కర్మయోగి పోర్టల్ కోసం వీడియో పాఠాలు, పాడ్‌క్యాస్టులు, వెబినార్లు రూపొందించనున్నారు.ఈ కార్యక్రమంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ దినేశ్ వీ. గన్వీర్, గనుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ఫరీదా ఎం. నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.కొత్తగా ప్రారంభించిన ఈ సదుపాయాలు భూవిజ్ఞాన పరిశోధన, ఖనిజ అన్వేషణ, అంతర్జాతీయ శిక్షణ, డిజిటల్ విద్యా సామర్థ్యాల అభివృద్ధికి ఉపయోగపడనున్నాయి.

యాదగిరిగుట్టలో మూడు రోజుల పాటు కార్తీకోత్సవాలు

- నవంబర్ 20 నుంచి 22 వరకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు
- కార్తీకోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి, నవంబర్ 10: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నవంబర్ 20 నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు కార్తీకోత్సవాలు-2026 నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవస్థానం ఈఓ భవానీ శంకర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు. కార్తీకమాస పవిత్రత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను చాటిచెప్పడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళారూపాలను పరిరక్షించి ప్రోత్సహించే లక్ష్యంతో దేవస్థానం తొలిసారిగా మూడు రోజుల పాటు ఈ ఆధ్యాత్మిక, సాంస్కృతిక మహోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఇందులో ప్రముఖ ఆధ్యాత్మిక పండితుల ప్రవచనాలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, భక్తి సంగీత కచేరీలు, సంప్రదాయ కళా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మూడు రోజుల కార్యక్రమాల వివరాలు

నవంబర్ 20, శుక్రవారం:సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు శ్రీమతితేలు జానపద భక్తి సంగీత కార్యక్రమం ఉంటుంది.

నవంబర్ 21, శనివారం:సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు పరంపర సంస్థ దర్శకత్వంలో నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్.పి. పట్నాయక్, నిహాల్, నిత్యసంతోషిణి, గోపికా పూర్ణిమ, శ్రీనిధి, స్వప్న తదితరులు వాద్య బృందం సహకారంతో ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

నవంబర్ 22, ఆదివారం:సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు రుద్రాక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒడిస్సీ నృత్య ప్రదర్శన ఉంటుంది. అనంతరం అభినేత్రి బృందం తెలంగాణ దేవాలయాల ఇతివృత్తంతో నృత్య ప్రదర్శన నిర్వహిస్తుంది. రాత్రి 8 నుంచి 9 గంటల వరకు కళాకృష్ణ బృందం పేరిణి నృత్య ప్రదర్శనతో పాటు ఒడిస్సీ, తెలంగాణ దేవాలయాల ఇతివృత్తంతో కూడిన ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

20న కోటి పుష్పార్చన: కార్తీకోత్సవాల తొలి రోజైన నవంబర్ 20న ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ లక్ష్మీనరసింహ నామార్చన సహిత కోటి పుష్పార్చన నిర్వహించనున్నారు. దేవస్థాన అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామివారిని దివ్య నామాలతో స్తుతిస్తూ కోటి పుష్పాలతో విశేష పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుంది.భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, భారతీయ శాస్త్రీయ కళారూపాల వైభవాన్ని చాటిచెప్పేలా ఉత్సవాలకు దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.



దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలి

- తెలంగాణ ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిచెప్పాలి: మంత్రి వాకిటి శ్రీహరి
- సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణకు నిర్వహణ అవకాశం
- రూ.203 కోట్లతో ఏర్పాట్లు.. రూ.120 కోట్లతో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి
- 11 స్టేడియాలు సిద్ధం.. మరో 5 చోట్ల పనులు

హైదరాబాద్, నవంబర్ 10:

ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను దేశం గర్వించేలా, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల, కృషి వల్లే తెలంగాణకు ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించే అవకాశం దక్కిందని తెలిపారు. మంగళవారం బేగంపేటలోని టూరిస్ట్ ప్లాజాలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణపై వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, క్రీడా శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంత్రి మాట్లాడారు. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను గతంలో శ్రీనగర్‌లో కలిసి ఈ పోటీల నిర్వహణ బాధ్యతలను తెలంగాణకు అప్పగించాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రతిష్టాత్మక క్రీడా పోటీల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలకు తెలంగాణ వేదికగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు.క్రీడా పోటీల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని చెప్పారు. ఈ పనుల నిర్వహణకు డిప్యూటీ కలెక్టర్లకు పూర్తి అధికారాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనవసర ఖర్చులు లేకుండా తక్కువ వ్యయంతో ఎక్కువ ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని స్పష్టం చేశారు.

వరి వద్దు..
ప్రత్యామ్నాయ పంటలే ముద్దు...

-రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి
-ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పంటల మార్పిడి తప్పనిసరి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, గంభీరావుపేట:

సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం రాజేశ్వర్‌రావునగర్‌లో మంగళవారం నిర్వహించిన 'కేతు బచావో అభియాన్' కార్యక్రమానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన పలువురు రైతులను సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ

భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గిపోతున్న నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకుంటూ పంటల మార్పిడిని ప్రోత్సహించాలని సూచించారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని, వరి సాగుకు అధికంగా నీరు, విద్యుత్ అవసరమవుతాయని పొడి వాతావరణ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు తగ్గుతున్నాయని అన్నారు . గంభీరావుపేట మండలంలో గత ఏడాది భూగర్భ జలమట్టం 5.96 మీటర్ల లోతులో ఉండగా, ప్రస్తుతం 8.39 మీటర్లకు పడిపోయిందని తెలిపారు. దీంతో గత నెలలో విద్యుత్ వినియోగం 25 శాతం పెరిగిందని అన్నారు.

తక్కువ నీటితో సాగయ్యే, రైతులకు మంచి ఆదాయం అందించే పంటలను ఎంచుకోవాలని,ఆయిల్‌పామ్ సాగులో మొదటి మూడేళ్లు అంతర పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కలు, బిందు సేద్య పరికరాలను రాయితీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నీటి పొదుపు కోసం బిందు, తుంపర



సేద్య పద్ధతులను వినియోగించుకోవాలని, ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలల టన్ను ధర రూ.22,658గా ఉందని తెలిపారు. సిద్దిపేటలో ఆయిల్‌పామ్ పరిశ్రమ అందుబాటులో ఉండటంతో పాటు మండలంలోనే పంట ఉత్పత్తుల సేకరణ కేంద్రం ఉందని వివరించారు. గత పంటకాలంలో జిల్లాలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ఫలితంగా సుమారు 40 వేల ఎకరాల్లో వరి సాగు తగ్గిందని, 700కు పైగా ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు పెరిగిందని, పంటల మార్పిడితో భూసారం కూడా మెరుగుపడుతుందని అన్నారు .

వీబీ-జీ రామ్‌జీ పథకం కింద జిల్లాలో తెలంగాణ జలసిరి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతలు (పామ్‌పాండ్లు) నిర్మించుకోవాలని సూచించారు. వీటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఉంటుందని తెలిపారు. కొందరు రైతులు పామ్‌పాండ్లలో చేపల పెంపకం చేపట్టి అదనపు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద, వ్యవసాయ క్షేత్రాల్లో నీరు, విద్యుత్ వృథాను అరికట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అశ్విల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్‌బాబు, తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎంపీడీవో రాజేందర్, సర్పంచ్ పిట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



రూ.18 వేల స్థిర వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి..

-డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సమ్మె నోటీసు అందజేత

బలగం టీవీ,వేములవాడ :

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల స్థిర వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆశా వర్కర్లు ప్రకటించారు.

ఈ మేరకు సీఐటీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో వేములవాడ, చందుర్తి, కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా వర్కర్లు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నాయకులు జయశీల, గాయత్రి, జమున, లత, మమత, లక్ష్మీ, అరుణ, జ్యోతి, రత్నమాల, హేమలత, ఉమ, రేఖ తదితరులు పాల్గొన్నారు.



ఆరుతడి పంటల సాగును పరిశీలించిన కలెక్టర్ గరిమా అగర్వాల్

బలగం టీవీ , ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఆరుతడి పంటలు, కూరగాయల తోటలను జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన కలెక్టర్‌కు సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ స్వాగతం పలికారు.

ఆరుతడి పంటలను సాగు చేస్తున్న రైతు గుర్రాల సత్తిరెడ్డి దంపతులతో కలెక్టర్ మాట్లాడి, వారి వ్యవసాయ విధానాలను తెలుసుకున్నారు. తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లోనూ ఆరుతడి పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సత్తిరెడ్డి దంపతులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు నీటి వినియోగాన్ని తగ్గించే ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, తహసీల్దార్ (ఎంఆర్ఓ), ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గుర్రాల సత్యారెడ్డి ఎకరం 20 గుంటల విస్తీర్ణంలో తోట కూర, పాలకూర, చుక్క కూర, కొత్తిమీర, పూదీన, ఉలిగడ్డలు, వంకాయలు, సొరకాయ, పచ్చిమిర్చి, బీట్ రూట్, కంది సాగు చేస్తున్నారు. కోతులు, ఇతర జంతువుల నుంచి రక్షణ కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఆకు కూరలు, కూరగాయల ఉత్పత్తులు వారవారం చేతికి వస్తున్నాయి. ప్రతి నెల రూ. 50 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు సత్యారెడ్డి చెప్పారు.



పోషకాహారంతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు



-అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ,గంభీరావుపేట:

అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారం పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని,చిన్నారుల ఎదుగుదలకు చిన్నప్పటి నుంచే పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.గంభీరావుపేట మండలం గజసింగవరంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'ప్రతి మంగళవారం 10 నిమిషాలు' కార్యక్రమానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు, వారి ఎత్తు, బరువు వివరాల నమోదు, ఆరోగ్య కార్డుల నిర్వహణను పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, మందుల పంపిణీని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, బెల్లం, నువ్వులు, బాలామృతంతో తయారు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో 10 నిమిషాల కార్యక్రమం నిర్వహిస్తూ కేంద్రాల్లో సేవలు, వసతుల మెరుగుదల, పోషకాహార పంపిణీ, బాలల హక్కులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఆరేళ్లలోపు పిల్లలను తల్లిదండ్రులు ప్రతి నెలా క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు తీసుకెళ్లి ఎత్తు, బరువు నమోదు చేయించాలని, పిల్లల ఎదుగుదలను బట్టి అవసరమైన పోషకాహారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా తీవ్రమైన, మధ్యస్థ పోషకాహార లోపం ఉన్న పిల్లలపై సర్పంచులు, అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.జాతీయ పోషకాహార సంస్థ రూపొందించిన బాలామృతం, బాలామృతం ప్లస్‌ను పిల్లలకు అందిస్తున్నట్లు తెలిపారు. బాలామృతం ప్లస్‌తో చిన్నారులకు ఇష్టమైన ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను నిత్యం పంపిస్తే పోషకాహారంతో పాటు ఆటలు, పాటలు, బొమ్మల ద్వారా విద్యాబోధన అందుతుందని వివరించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తల్లిదండ్రులిద్దరి బాధ్యత అని అన్నారు.

గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలను ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఐదేళ్లలోపు పిల్లల్లో ఎదుగుదల లోపాలు గుర్తిస్తే వెంటనే సమీప అంగన్వాడీ కేంద్రం సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. వినికిడి, మాట, మానసిక, శారీరక ఎదుగుదల సమస్యలు, పుట్టుకతో వచ్చే లోపాలు, మెదడు సంబంధిత సమస్యలు, రక్తహీనత, పోషకాహార లోపం ఉన్న పిల్లలకు 'బాల భరోసా' కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తిస్తారని తెలిపారు.ఆర్‌బీఎస్‌కే వాహనం ద్వారా పిల్లలను వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని జిల్లా ప్రారంభ జోక్య కేంద్రానికి తరలించి ప్రత్యేక వైద్య నిపుణులతో చికిత్స అందిస్తారని, అవసరమైన వారికి కరీంనగర్, హైదరాబాద్‌లో ఉన్నత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎంపీడీవో రాజేందర్, సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణలో నిర్లక్ష్యం వద్దు..
ప్రజలకు మెరుగైన సేవలందించాలి..







-రౌడీషీటర్లు, అసాంఘిక శక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి
- ఎస్పీ మహేష్ బి. గితే

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల :

నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేయాలని అన్నారు . స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కేసులకు సంబంధించిన వాహనాలను భద్రంగా పరిరక్షించాలని ఆదేశించారు.బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామాల్లో రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజూ వాహన తనిఖీలు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెంపొందించేలా సేవలందించాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఉపేంద్రచారి, లక్పతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

29వ రోజుకు చేరిన NHM ఉద్యోగుల నిరవధిక సమ్మె..

- ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి.. లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదు..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకుంది. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. ప్రభుత్వం తమ డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మెను విరమించేది లేదని ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేశారు.


రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 78 క్యాడర్ల పరిధిలో సుమారు 17,546 మంది NHM ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. గత దశాబ్దాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలు, పల్లె దవాఖానలు, మాతా–శిశు సంరక్షణ కేంద్రాల్లో ప్రజలకు కీలకమైన వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ, తమకు ఉద్యోగ భద్రత లేకపోవడం పట్ల ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా NHM జేఏసీ నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఆరోగ్య శాఖలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి, శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.

NHM ఉద్యోగుల సమ్మెకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు మద్దతు ప్రకటించారు. ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు.

ఉద్యోగాల క్రమబద్ధీకరణ జరిగితే రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు భరోసా లభించడంతో పాటు ప్రజలకు అందించే ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అవుతాయని ఉద్యోగ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి NHM ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి జీవితాల్లో ఉద్యోగ భద్రతకు భరోసా కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.





బల్గేరియాలో దట్టమైన పొగమంచు బీభత్సం

రెండు రోడ్డుప్రమాదాల్లో 12 మంది మృతి, డజన్ల కొద్దీ గాయాలు!

సోఫియా - బుర్గాస్ మోటర్‌వేపై ఒకే చోట ఎదురెదురు మార్గాల్లో జరిగిన రెండు భారీ ప్రమాదాలు

సంఘటనా స్థలంలో 10 మంది, ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు మృతి; 46 మందికి తీవ్ర గాయాలు

బలగం టీవీ, అంతర్జాతీయ వార్తల విభాగం:

తూర్పు బల్గేరియాలోని ఒక మోటర్‌వేపై మంగళవారం ఉదయం ఏర్పడిన దట్టమైన పొగమంచు తీవ్ర విషాదాన్ని నింపింది. రాజధాని సోఫియాను, కృష్ణ సముద్ర తీర నగరమైన బుర్గాస్‌ను అనుసంధానించే మోటర్‌వేపై ఉదయం 7 గంటల సమయంలో సంభవించిన రెండు భారీ ప్రమాదాల్లో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, డజన్ల కొద్దీ ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదాల కారణంగా ఆ మార్గంలో రోడ్డు రవాణా పూర్తిగా నిలిచిపోయిందని ఆరోగ్య మంత్రి కాట్యా ఇవ్కోవా తెలిపారు.

సంఘటనా స్థలంలోనే 10 మంది ప్రాణాలు కోల్పోగా, ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు మృతి చెందారని మంత్రి ఇవ్కోవా వెల్లడించారు. మొత్తం 46 మంది క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం వివిధ వైద్యశాలలకు తరలించినట్లు పేర్కొన్నారు.

86 వాహనాలు ధ్వంసం:


ఒకే ప్రాంతంలో, ఎదురెదురు మార్గాల్లో జరిగిన ఈ ఘోర ప్రమాదాల్లో సుమారు 86 వాహనాలు (వాటిలో చాలా వరకు భారీ ట్రక్కులు ఉన్నాయి) ఒకదానికొకటి ఢీకొన్నాయి. "ఈ ప్రమాద స్థలాన్ని చూస్తే మాటల్లో వర్ణించలేం. నా జీవితంలో ఇటువంటి భయానక దృశ్యాన్ని ఎప్పుడూ చూడలేదు" అని ప్రాంతీయ గవర్నర్ మిహైల్ కషెరోవ్ విలవిలలాడుతూ మీడియాతో పేర్కొన్నారు.

ప్రమాదానికి కారణాలు:

వేగంగా ఏర్పడిన దట్టమైన పొగమంచు వల్ల విజిబిలిటీ (కనిపించే దూరం) బాగా తగ్గిపోవడం, రోడ్లు తడిచి ఉండడం, అలాగే వాతావరణ పరిస్థితులకు తగినట్లుగా వాహనాల వేగాన్ని నియంత్రించకపోవడమే ఈ భారీ ప్రమాదాలకు ప్రాథమిక కారణాలని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు.

ప్రముఖుల పర్యటనల రద్దు:

ఈ ప్రమాదం కారణంగా బల్గేరియాలో పర్యటిస్తున్న ప్రముఖుల షెడ్యూల్ తలకిందులైంది. ఆ సమయంలో బల్గేరియాలో అధికారిక పర్యటనలో ఉన్న యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌ను విడిచిపెట్టి, ప్రధాని రుమెన్ రడెవ్ వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాల్సి వచ్చింది. అలాగే పారిస్ శాంతి వేదిక (Paris Peace Forum) లో పాల్గొంటున్న అధ్యక్షుడు ఇలియానా యోటోవా తన పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని హుటాహుటిన బల్గేరియాకు తిరుగు యినైనట్లు ఆమె ప్రెస్ ఆఫీస్ ప్రకటించింది.



యెమన్‌పై విమాన దాడులు.. ఒకరి మృతి, 9 మందికి తీవ్ర గాయాలు!

రాజధాని సనాలోని గ్యాస్ స్టేషన్, చమురు సంస్థ లక్ష్యంగా అర్ధరాత్రి వైమానిక దాడులు

అమెరికా 'ఏడు షరతులకు' లోబడాల్సిందేనని ఇరాన్ సుప్రీం సెక్యూరిటీ కౌన్సిల్ పునరుద్ఘాటన

సౌదీ అరేబియా భూభాగంలో ఇరాన్ మద్దతుగల హూతీ డ్రోన్ కూల్చివేత

బలగం టీవీ, అంతర్జాతీయ వార్తల విభాగం:

పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) ప్రాంతంలో ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. యెమన్‌లో మంగళవారం (నవంబర్ 10) అర్ధరాత్రి జరిగిన విమాన దాడులు తీవ్ర కలకలం రేపాయి. రాజధాని సనాలోని ఒక గ్యాస్ స్టేషన్, చమురు శుద్ధి సంస్థ (Oil Facility) ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ వైమానిక దాడుల్లో కనీసం ఒకరు మృతి చెందగా, 9 మంది తీవ్రంగా గాయపడ్డారు.

హూతీ తిరుగుబాటుదారుల ఆరోగ్య శాఖ ప్రతినిధి అనీస్ అల్-అస్యాహి సామాజిక మాధ్యమం 'X' లో వెల్లడించిన వివరాల ప్రకారం.. సనాలోని నివాస ప్రాంతాల సమీపంలో ఉన్న గ్యాస్ స్టేషన్‌పై జరిగిన దాడిలో ఒకరు మృతి చెందగా ముగ్గురు గాయపడ్డారు. మరొక చమురు సంస్థపై జరిగిన దాడిలో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ దాడుల వల్ల సమీపంలోని ఇళ్లు, దుకాణాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయని, ఈ దాడులకు సౌదీ అరేబియానే కారణమని ఆయన ఆరోపించారు.

ఉదయం 4 గంటల ప్రాంతంలో సంభవించిన భారీ పేలుళ్లకు నివాసితులు భయందోళనకు గురయ్యారు. మరోవైపు, సౌదీ రక్షణ బలగాలు తమ తూర్పు ప్రాంతంలోకి దూసుకొచ్చిన హూతీ దళాల డ్రోన్‌ను గాలిలోనే కూల్చివేసినట్లు సౌదీ నేతృత్వంలోని కూటమి ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కీ అల్-మాల్కీ వెల్లడించారు.

కంబోడియాలో ఘోర ప్రమాదం

చెరువులోకి దూసుకెళ్లిన పాఠశాల బస్సు; ఐదుగురు విద్యార్థినులు జలసమాధి!

బలగం టీవీ, అంతర్జాతీయ వార్తల విభాగం:



కంబోడియా దేశంలో మంగళవారం (నవంబర్ 10) ఉదయం తీవ్ర విషాదకర ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పాఠశాల విద్యార్థినులతో వేగంగా వెళ్తున్న ఒక బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న లోతైన చెరువులోకి దూసుకెళ్లడంతో ఐదుగురు బాలికలు నీట మునిగి దుర్మరణం చెందారు.

రాజధాని ప్నామ్ పెన్‌కు ఉత్తరాన దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాందాల్ ప్రావిన్స్‌లోని ఖ్సాచ్ కాందాల్ (Khsach Kandal) జిల్లా పరిధిలో ఈ ఘోర సంఘటన జరిగింది.

అడ్డుగా వచ్చిన బైక్ – చెరువులోకి దూసుకెళ్లిన బస్సు:

పోలీసుల కథనం ప్రకారం.. 12 నుంచి 14 ఏళ్ల వయస్సు గల మొత్తం 26 మంది విద్యార్థినులను ఎక్కించుకుని బస్సు స్కూలుకు వెళ్తుండగా, మార్గమధ్యంలో ఒక మోటార్ సైకిల్ హఠాత్తుగా బస్సు ముందుకు వచ్చింది. దీంతో డ్రైవర్ ఒక్కసారిగా బ్రేకులు వేయడంతో బస్సు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న చెరువులో మునిగిపోయింది.

సమాచారం అందుకున్న వెంటనే స్థానిక గ్రామస్థులు, రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని నీటిలో మునిగిపోతున్న పిల్లలను బయటకు తీసేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా నీరు ఊపిరితిత్తుల్లోకి చేరడంతో ఐదుగురు విద్యార్థినులు ఘటనా స్థలంలోనే చనిపోయినట్లు ట్రాఫిక్ పోలీస్ చీఫ్ నౌ సోఖోన్ నిర్ధారించారు.

ముగ్గురి పరిస్థితి విషమం:

ఈ ప్రమాదంలో ఐదుగురు బాలికలు ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. మిగిలిన 18 మంది విద్యార్థినులు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. సమయానికి స్థానికులు స్పందించి రక్షించకపోతే మృతుల సంఖ్య మరింత ఎక్కువగా ఉండేదని పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి కారణమైన 31 ఏళ్ల బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. కంబోడియాలో గత ఏడాది (2025) రోడ్డు ప్రమాదాల్లో 1,467 మంది ప్రాణాలు కోల్పోగా, ఈ ఏడాది తొలి 10 నెలల్లోనే 1,300 మందికి పైగా మరణించడం అక్కడి ప్రమాదాల తీవ్రతకు అద్దం పడుతోంది.

ఇరాన్‌కు అణ్వాయుధాలు సమకూరనివ్వం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు!

ఖతార్ ప్రధానితో చర్చల అనంతరం 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందించిన అమెరికా అధ్యక్షుడు

ఇరాన్‌పై సైనిక చర్య దాదాపు ముగిసినట్లే; అణు ఒప్పందంపై సానుకూల వాతావరణం ఉందన్న ట్రంప్

ఇటీవలి దాడుల్లో ఇరాన్ 85 శాతం పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతిందని వెల్లడి



బలగం టీవీ, అంతర్జాతీయ వార్తల విభాగం:

ఇరాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాలు సమకూరకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ బిన్ జాసిమ్ అల్ థానీతో జరిపిన కీలక చర్చల వివరాలను ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా పంచుకున్నారు.

సైనికపరంగా చూస్తే ఇరాన్‌తో యుద్ధం దాదాపు ముగింపు దశకు వచ్చిందని, ప్రస్తుతం ఇరాన్ అణు సామర్థ్యాలను శాశ్వతంగా అడ్డుకునే ఒప్పందం దిశగా సానుకూల వాతావరణం నెలకొందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై దాడులకు తమ సేనలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

'ఆపరేషన్ ఐరన్ గేట్' దిగ్బంధనం కొనసాగింపు:

"ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదనే అంశంపై ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, బ్రూనై, కువైట్ తదితర గల్ఫ్ దేశాలు అమెరికాతో ఏకీభవిస్తున్నాయి. 'ఆపరేషన్ ఐరన్ గేట్' (Operation Iron Gate) పేరుతో చేపట్టిన భూ, సముద్ర మరియు నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగించేందుకే ఆయా దేశాలు మొగ్గు చూపుతున్నాయి. పశ్చిమాసియాలో పరిస్థితులు మారితే అమెరికా సైన్యం తక్షణమే రంగంలోకి దిగుతుంది. ప్రస్తుతానికి యుద్ధ తీవ్రత తగ్గుముఖం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్ ముప్పు నుంచి ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియా రక్షణకు కట్టుబడి ఉన్నాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

ఇరాన్ ఉత్పత్తి సామర్థ్యం 85% ధ్వంసం:

ఇటీవల ఇరాన్‌పై అమెరికా జరిపిన దాడుల వల్ల ఆ దేశ పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతిన్నదని ట్రంప్ తెలిపారు. దాదాపు 85 శాతం సామర్థ్యం నాశనం కావడంతో, ఇరాన్ దౌత్యపరమైన చర్చలకు సానుకూలంగా ముందుకు వస్తోందని అన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య మధ్యవర్తిగా ఖతార్ కీలక పాత్ర పోషిస్తోంది. చర్చలు విఫలమైతే మళ్లీ సైనిక చర్యలు చేపట్టడానికి వెనుకాడబోమని ట్రంప్ పునరుద్ఘాటించారు.

అమెరికా తక్షణమే మా 7 షరతులకు లొంగిపోవాలి

డొనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్!

ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ప్రభుత్వం అతలాకుతలమైందన్న మేజర్ జనరల్ మొహ్సెన్ రెజాయీ

పశ్చిమాసియాలో ఊహాజనిత చర్చలంటూ తప్పుడు ప్రచారాలు ఆపాలని వాషింగ్టన్‌కు హెచ్చరిక

ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రకటనతో పశ్చిమాసియాలో మళ్లీ పెరిగిన ఉద్రిక్తతలు

బలగం టీవీ, అంతర్జాతీయ వార్తల విభాగం:

పశ్చిమాసియాలో సైనిక చర్యలు త్వరలోనే ముగింపు దశకు వస్తున్నాయని, ఇరాన్‌తో చర్చలకు సానుకూల వాతావరణం ఉందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. అగ్రరాజ్యం అమెరికాకు టెహ్రాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న



సైనిక సంఘర్షణకు తక్షణమే ముగింపు పలకాలంటే తమ దేశం విధించిన ఏడు కీలక షరతులకు అమెరికా బేషరతుగా లోబడాలని (సరెండర్ అవ్వాలని) స్పష్టం చేసింది.

ఈ మేరకు ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (Supreme National Security Council) ప్రతినిధి, మేజర్ జనరల్ మొహ్సెన్ రెజాయీ ఒక ప్రకటన విడుదల చేశారు.

'అమెరికా ఆటలు సాగనివ్వం – లొంగిపోవాల్సిన సమయం వచ్చింది':

ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా ప్రభుత్వం ఆర్థికంగా, సైనికపరంగా తీవ్రంగా అతలాకుతలమైందని మొహ్సెన్ రెజాయీ ఆరోపించారు. అయినప్పటికీ వాషింగ్టన్ ఇంకా ఒక నిస్సహాయ జూదగాడిలా కొట్టుమిట్టాడుతోందని ఎద్దేవా చేశారు.

"అమెరికా ఇకపై తన పాత ఆటలను సాగనివ్వకూడదు. ఊహాజనిత చర్చలు జరుగుతున్నాయంటూ తప్పుడు వార్తలను సృష్టించడం తక్షణమే ఆపాలి. పశ్చిమాసియా ప్రాంతంలో ఏర్పడిన సరికొత్త భౌగోళిక రాజకీయ వ్యవస్థను తిరస్కరించడం అమెరికా వల్ల కాదు. ఇరాన్ విధించిన ఏడు షరతులకు అమెరికా పూర్తిస్థాయిలో సరెండర్ అవ్వాల్సిన సమయం ఆసన్నమైంది" అని మేజర్ జనరల్ మొహ్సెన్ రెజాయీ తీవ్రస్థాయిలో స్పష్టం చేశారు.

ట్రంప్ పారిశ్రామిక దాడులు, అణు ఒప్పందాల వ్యాఖ్యలను తిప్పికొడుతూ ఇరాన్ చేసిన ఈ ఘాటు వ్యాఖ్యలతో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు అలముకున్నాయి.

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అబుదాబిలో కీలక చర్చలు

రష్యా, ఉక్రెయిన్‌లతో 4 గంటలపాటు అమెరికా మధ్యవర్తిత్వం!

అబుదాబి వేదికగా ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్-అమెరికా త్రైపాక్షిక శాంతి చర్చలు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ ప్రధాన మధ్యవర్తిగా చొరవ

ఇరు దేశాల మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలోనూ సాగుతున్న సంప్రదింపులు

బలగం టీవీ, అంతర్జాతీయ వార్తల విభాగం:



గత ఐదేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ భయానక యుద్ధానికి శాశ్వత ముగింపు పలికే దిశగా దౌత్యపరమైన ప్రయత్నాలు వేగవంతమయ్యాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ) రాజధాని అబుదాబి వేదికగా రష్యా, ఉక్రెయిన్ మరియు అమెరికా ప్రతినిధుల మధ్య త్రైపాక్షిక (మూడు పక్షాల) శాంతి చర్చలు మంగళవారం (నవంబర్ 10) ప్రారంభమయ్యాయి.

అమెరికా మధ్యవర్తిత్వంలో జరిగిన ఈ మొదటి రోజు చర్చలు దాదాపు నాలుగు గంటల పాటు అత్యంత సుదీర్ఘంగా సాగాయి. ఫిబ్రవరి నెల తర్వాత ఇరు ప్రధాన దేశాలు ముఖాముఖిగా ఒకే వేదికపై కూర్చొని చర్చలు జరపడం ఇదే తొలిసారి.

భవిష్యత్ రక్షణ గ్యారెంటీలపై చర్చ:

వైట్‌హౌస్ వర్గాల సమాచారం ప్రకారం.. ఇరు దేశాల భవిష్యత్ భద్రతా గ్యారెంటీలను (Security Guarantees) పునర్నిర్మించడంపైనే ప్రధానంగా చర్చించారు. నాటో విస్తరణను రష్యా తమ దేశానికి తీవ్ర ముప్పుగా భావిస్తుండగా, భవిష్యత్తులో రష్యా నుంచి మళ్లీ ఎలాంటి దాడులు జరగకుండా ఉండటానికి కట్టుదిట్టమైన అంతర్జాతీయ రక్షణ హామీలు కావాలని ఉక్రెయిన్ పట్టుబడుతోంది.

ఈ చర్చల ప్రక్రియలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ (Jared Kushner), అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇరు వర్గాల మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించేందుకు కొన్ని మంచి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని జారెడ్ కుష్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఒకే రాత్రి వందలాది డ్రోన్ల దాడి:

ఒకవైపు అబుదాబిలో శాంతి చర్చలు సాగుతుండగానే, మరోవైపు యుద్ధ రంగంలో పరస్పర దాడులు యథాతథంగా కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా రాత్రికి రాత్రే 162 డ్రోన్లు, ఒక బాలిస్టిక్ మిస్సైల్‌తో విరుచుకుపడగా, రష్యా భూభాగంలోకి దూసుకొచ్చిన 155 ఉక్రెయిన్ డ్రోన్లను తమ బలగాలు కూల్చివేశాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ డెన్మార్క్ పర్యటనలో ఉన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ భూభాగాలను వదులుకోవాలని డిమాండ్ చేస్తుండగా, తమ సార్వభౌమాధికారాన్ని వదులుకునేది లేదని జెలెన్స్కీ స్పష్టం చేశారు.

మొదటి రోజు సమావేశం ముగిసిన అనంతరం, బుధవారం కూడా ఈ త్రైపాక్షిక చర్చలు కొనసాగుతాయని ఉక్రెయిన్ విదేశీ నిఘా విభాగం వెల్లడించింది. ఈ చర్చల ద్వారా యూరోప్‌లో శాంతి నెలకొంటుందో లేదోనని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

ఆస్ట్రేలియా కీలక నిర్ణయం.. ఏఐ సేఫ్టీ రెగ్యులేటర్ ఏర్పాటుకు శ్రీకారం

OpenAI డేటా లీక్ నేపథ్యంలో సంచలన చర్యలు!

జూన్‌లో ప్రభుత్వ హెల్త్ పోర్టల్‌లోకి OpenAI రోగ్ ఏజెంట్ అక్రమ చొరబాటు సంఘటనపై ఆగ్రహం

ఫ్రాంటియర్ AI సంస్థలకు ప్రపంచంలోనే అత్యంత కఠినమైన ప్రమాణాలు, చట్టబద్ధ నిబంధనలు

ఘటన సమాచారాన్ని ఆలస్యంగా ఇచ్చినందుకు OpenAI తీరుపై ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ తీవ్ర అసంతృప్తి

బలగం టీవీ, అంతర్జాతీయ/సాంకేతిక విభాగం:

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికత విజృంభిస్తున్న తరుణంలో డేటా భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో పనిచేసే అంతర్జాతీయ AI సంస్థలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా 'ఏఐ సేఫ్టీ రెగ్యులేటర్' (AI Safety Regulator) ను ఏర్పాటు చేయనున్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ (Anthony Albanese) మంగళవారం (నవంబర్ 10) అధికారికంగా ప్రకటించారు.

గత జూన్ నెలలో ఆస్ట్రేలియా ఆరోగ్య శాఖకు చెందిన కీలక పోర్టల్‌లోకి OpenAI సంస్థకు చెందిన ఒక 'రోగ్ ఏజెంట్' అక్రమంగా చొరబడి డేటాను యాక్సెస్ చేసిన వ్యవహారం సంచలనం సృష్టించిన నేపథ్యంలో ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకుంది.

కఠినమైన చట్టాలు & జరిమానాలు:

దేశంలో కార్యకలాపాలు సాగించాలనుకునే అన్ని ప్రధాన ఫ్రాంటియర్ ఏఐ కంపెనీలకు ఈ నూతన ప్రమాణాలు, నిబంధనలు వర్తిస్తాయని ప్రధాని తెలిపారు. నియమాలను ఉల్లంఘించే కంపెనీలపై భారీ ఆర్థిక జరిమానాలు విధిస్తామని, అవసరమైతే క్రిమినల్ చట్టాల్లో కూడా మార్పులు చేస్తామని చెప్పారు.

"ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మనల్ని శాసించే పరిస్థితి రాకూడదు, మనమే AI ని సరైన మార్గంలో నడిపించాలి. ఈ విషయంలో ఆస్ట్రేలియా ప్రపంచంలోనే తొలి అడుగు వేస్తోంది" అని అల్బనీస్ స్పష్టం చేశారు.



OpenAI వైఫల్యంపై ఆగ్రహం:

జూన్ 18న మెడికేర్ స్టాటిస్టిక్స్ రిపోర్టింగ్ సర్వీస్ పోర్టల్ నుంచి డేటా అక్రమంగా సేకరించబడగా, ఈ విషయంపై సెప్టెంబర్ వరకు ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకపోవడంపై OpenAI సిఈఓ సామ్ ఆల్ట్‌మ్యాన్ (Sam Altman) వద్ద ప్రధాని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాచార లీకేజీపై మరియు ఆలస్యంగా స్పందించినందుకు OpenAI సంస్థ ఇప్పటికే బహిరంగంగా క్షమాపణలు చెప్పింది.

ఈ నూతన రెగ్యులేటర్ ద్వారా AI మోడళ్ల అభివృద్ధి, భద్రతా ప్రమాణాలు మరియు వ్యవస్థల్లో ఏవైనా లోపాలు (Misaligned Behavior) తలెత్తితే తక్షణమే ప్రభుత్వానికి సమాచారం అందించడం తప్పనిసరి కానుంది.

అర్యావీర్ సెహ్వాగ్ విశ్వరూపం

యుఏఈపై గెలిచి సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్!

వీరేందర్ సెహ్వాగ్ తనయుడు ఆర్యావీర్ సెహ్వాగ్ (168 బంతుల్లో 160) ధనాధన్ సెంచరీ
యూఏఈపై 70 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన యువ టీమిండియా
వ్యాసంతో నవంబర్ 12 (గురువారం) జరగనున్న సెమీఫైనల్‌లో అఫ్గానిస్తాన్‌తో తలపడనున్న భారత్

బలగం టీవీ, క్రీడా విభాగం:
అల్ అమ్రత్ (ఒమన్):

మాజీ దిగ్గజ క్రికెటర్ వీరేందర్ సెహ్వాగ్ తనయుడు ఆర్యావీర్ సెహ్వాగ్ (Aaryavir Sehwag) తన తండ్రి బాటలోనే విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఇక్కడ జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ (U-19 Asia Cup) నాకౌట్ పోరులో మంగళవారం (నవంబర్ 10) యుఏఈ (UAE) జట్టుపై 160 పరుగుల భారీ శతకంతో మెరిసి, భారత జట్టును సునాయాసంగా సెమీఫైనల్‌కు చేర్చాడు.

ఆదివారం పాకిస్తాన్ చేతిలో ఓడిపోయిన తర్వాత తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో భారత్ 70 పరుగుల తేడాతో విజయం సాధించింది. గురువారం జరగనున్న తొలి సెమీఫైనల్‌లో భారత్ జట్టు అఫ్గానిస్తాన్‌తో తలపడనుంది.

17 ఫోర్లు, 7 సిక్సర్లతో చెలరేగిన జూనియర్ సెహ్వాగ్:

ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టుకు ఆర్యావీర్ సెహ్వాగ్ కొండంత అభయాన్ని అందించాడు. ఓపెనర్‌గా వచ్చి 168 బంతుల్లో 17 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 160 పరుగులు చేసి యూత్ వన్డేల్లో తన తొలి శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. తొలి 50 పరుగులకు 69 బంతులు తీసుకున్న ఆర్యావీర్, సెంచరీ 131 బంతుల్లో పూర్తి చేసుకున్నాడు. శతకం దాటిన తర్వాత మరింత ఉగ్రరూపం దాల్చి చివరి 60 పరుగులను కేవలం 37 బంతుల్లోనే పిండుకున్నాడు.



ఆర్యావీర్‌కు తోడుగా వి.కె. వినీత్ (67 బంతుల్లో 67) అర్ధశతకంతో రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 309 పరుగుల భారీ స్కోరు సాధించింది. చివరి దశలో అన్వయ్ ద్రవిడ్ (9 బంతుల్లో 12) ఒక భారీ సిక్సర్ బాదాడు.

చేతులెత్తేసిన యూఏఈ:

310 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ జట్టు ఏ దశలోనూ భారత బౌలర్లను ఎదుర్కొని లక్ష్యం దిశగా సాగలేకపోయింది. అహ్మద్ ఖుదాబాద్ (74 బంతుల్లో 74) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, భారత బౌలర్ల ధాటికి యూఏఈ జట్టు 50 ఓవర్లలో 239 పరుగులకు ఆలౌటైంది.

ఈ మెరుపు శతకంతో లీగ్ దశ నుంచి జట్టును సెమీస్‌కు నడిపించిన జూనియర్ సెహ్వాగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



సింగపూర్‌తో సమరానికి భారత యువ జట్టు సిద్ధం!

ఏఎఫ్‌సీ U17 ఆసియన్ కప్ క్వాలిఫైయర్స్
మలేషియా వేదికగా నేడు (బుధవారం) ప్రారంభం కానున్న గ్రూప్-E అర్హత పోరు
భారత్‌తో పాటు మలేషియా, పాలస్తీనా, గువామ్, సింగపూర్ జట్లు పోటీలో
ప్రధాన టోర్నీకి అర్హత సాధించడమే లక్ష్యంగా కొత్త కోచ్ మెహరాజుద్దీన్ వాడూ నేతృత్వంలో సమాయత్తం

బలగం టీవీ, క్రీడా విభాగం:

ఏఎఫ్‌సీ U17 ఆసియన్ కప్ క్వాలిఫైయర్స్ (AFC U17 Asian Cup Qualifiers) పోరులో భారత యువ ఫుట్‌బాల్ జట్టు ('బ్లూ కోల్ట్స్') తమ ప్రచారాన్ని బుధవారం (నవంబర్ 11) ప్రారంభించనుంది. మలేషియా వేదికగా జరగనున్న గ్రూప్-E తొలి మ్యాచ్‌లో సింగపూర్ జట్టుతో భారత్ తలపడనుంది.

టోర్నమెంట్‌లో గ్రూప్-E విజేతగా నిలిచే ఏకైక జట్టు మాత్రమే 2027 మే 12 నుంచి 29 వరకు ఉజ్బెకిస్థాన్‌లో జరిగే ప్రధాన ఏఎఫ్‌సీ U17 ఆసియన్ కప్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధిస్తుంది.

భారత్ మ్యాచ్‌ల షెడ్యూల్:
ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు ఆతిథ్య మలేషియా, పాలస్తీనా, గువామ్, సింగపూర్ జట్లు ఉన్నాయి.
నవంబర్ 11 (బుధవారం): భారత్ vs సింగపూర్
నవంబర్ 14 (శనివారం): భారత్ vs గువామ్
నవంబర్ 17 (మంగళవారం): భారత్ vs పాలస్తీనా
నవంబర్ 20 (శుక్రవారం): భారత్ vs మలేషియా

కఠినమైన సన్నాహకాలతో బరిలోకి:

కొత్తగా నియమితులైన ప్రధాన కోచ్ మెహరాజుద్దీన్ వాడూ ఆధ్వర్యంలో భారత జట్టు గత కొన్ని నెలలుగా కఠిన శిక్షణ పొందింది. సెప్టెంబర్‌లో గోవాలో నిర్వహించిన ప్రాథమిక క్యాంప్‌లో 100 మందికి పైగా ఆటగాళ్లను పరిశీలించిన అనంతరం 23 మంది సభ్యులతో కూడిన తుది జట్టును ఎంపిక చేశారు.

క్వాలిఫైయర్స్‌కు ముందు భారత జట్టు మ్యాన్మార్, యూఏఈ పర్యటనలలో ప్రాక్టీస్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడింది. మ్యాన్మార్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఒకదానిని 1-1తో డ్రా చేసుకోగా, రెండో మ్యాచ్‌లో 4-0తో ఘనవిజయం సాధించింది. ఇటీవల యూఏఈతో జరిగిన సన్నాహక పోరులో తొలి మ్యాచ్ 0-0తో డ్రా కాగా, రెండో మ్యాచ్‌లో 4-1 తేడాతో విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో ఈ టోర్నీలో బరిలోకి దిగుతోంది.

వర్షార్పణమైన భారత్-న్యూజిలాండ్ 3వ వన్డే:

హామిల్టన్‌లో ఒక్క బంతి పడకుండానే మ్యాచ్ రద్దు; సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో టీమిండియా!
హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ వేదికగా జరగాల్సిన మూడో వన్డేపై నీళ్లు చల్లిన భారీ వర్షం
ఐదు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో కొనసాగుతున్న శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు
చివరి రెండు వన్డేలకు జట్టును వీడనున్న గిల్, రాహుల్; కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు

బలగం టీవీ, క్రీడా విభాగం:

ఆతిథ్య న్యూజిలాండ్‌తో మంగళవారం (నవంబర్ 10) హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ (Seddon Park) వేదికగా జరగాల్సిన మూడో వన్డే మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. మ్యాచ్ ప్రారంభ సమయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

ఐదు వన్డేల సిరీస్‌లో (Five-match series) తొలి రెండు మ్యాచ్‌లను గెలుచుకున్న టీమిండియా ప్రస్తుతం 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

టాస్ గెలిచినా దక్కని ఆట:

మ్యాచ్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వరుసగా మూడోసారి టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. గత రెండు మ్యాచ్‌ల్లో ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగింది. వర్షం తగ్గడంతో ఓవర్లను 40 ఓవర్లకు కుదించి మ్యాచ్ ప్రారంభించేందుకు కవర్లను తొలగిస్తుండగా, మళ్లీ భారీ వర్షం ప్రారంభమైంది. కనీసం 20 ఓవర్ల మ్యాచ్‌నా నిర్వహించేందుకు కట్-ఆఫ్ సమయం (రాత్రి 7:50) ఉన్నప్పటికీ, పరిస్థితి అనుకూలించకపోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేశారు.



చివరి రెండు వన్డేలకు మారనున్న నాయకత్వం:

టెస్టు సిరీస్ సన్నాహకాల కోసం వెల్లింగ్టన్ వెళ్లనున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సీనియర్ వికెట్ కీపర్ కె.ఎల్. రాహుల్‌లకు ఈ సిరీస్‌లో ఇదే చివరి మ్యాచ్ కావాల్సింది. వీరితో పాటు కుల్దీప్ యాదవ్, అంశుల్ కాంబోజ్, మహమ్మద్ సిరాజ్ కూడా టెస్టు జట్టుతో కలవనున్నారు.

తౌరంగా (Tauranga) వేదికగా నవంబర్ 13, 15 తేదీల్లో జరగనున్న చివరి రెండు వన్డేలకు శ్రేయస్ అయ్యర్ భారత జట్టు నాయకత్వ బాధ్యతలను స్వీకరించనున్నాడు. గిల్, రాహుల్ స్థానాల్లో రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.



జట్టుకు దూరం కావడం కష్టంగా అనిపించింది..

కానీ మళ్లీ క్రికెట్‌పై ఇష్టం పెరిగింది
సూర్యకుమార్ యాదవ్!
జట్టు నుంచి తొలగించిన తర్వాత మానసికంగా కుంగిపోయానన్న మాజీ టీమిండియా టీ20 కెప్టెన్

బలగం టీవీ, క్రీడా విభాగం:

భారత జట్టుకు టీ20 ప్రపంచకప్ (T20 World Cup 2026) అందించి, ఆ వెంటనే వరుస విఫలాల కారణంతో జట్టు నుంచి తొలగింపునకు గురికావడం తనను తీవ్రంగా కలిచివేసిందని భారత మాజీ టీ20 కెప్టెన్, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ (Suryakumar Yadav) సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ కష్టకాలాన్ని దాటుకుని, ఇప్పుడు మళ్లీ ఆటపై పూర్వపు ఇష్టాన్ని, ఉత్సాహాన్ని తిరిగి పొందినట్లు వెల్లడించారు.

ముంబైలో మంగళవారం (నవంబర్ 10) జరిగిన 'టీ20 ముంబై లీగ్' విజేతల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సూర్యకుమార్ తన మనసులోని భావాలను విలేకరులతో పంచుకున్నారు. మార్చి 8న న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత ఆయన మళ్లీ భారత జెర్సీలో కనిపించలేదు.

కూతురు జననంతో మారిన దృక్పథం:

"వరల్డ్ కప్ గెలిచిన తర్వాత జట్టుకు దూరం కావడం చాలా కష్టమైన విషయం. ఈ వాస్తవాన్ని నేను దాచాలనుకోవడం లేదు. మొదటి రెండు నెలలు తీవ్ర మనోవేదనకు గురయ్యాను. అయితే మే నెలలో ఐపీఎల్ సమయంలో మాకు పాప జన్మించింది. ఆ తర్వాత నా దృష్టి పూర్తిగా తనపైకి మళ్లింది. నా భార్య దేవిషా శెట్టితో మాట్లాడిన తర్వాత నా ఆలోచనా విధానం మారింది. 15 ఏళ్ల వయసులో ముంబై అండర్-15 జట్టుకు ఆడాలనే పట్టుదలతో ఎలాంటి ఇష్టంతో క్రికెట్ ఆడానో.. మళ్లీ అదే శ్రద్ధను, ఆటపై ప్రేమను పెంచుకోమని ఆమె ఇచ్చిన సలహా నాలో కొత్త ఉత్సాహాన్ని నింపింది" అని 36 ఏళ్ల సూర్యకుమార్ తెలిపారు.

సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీయే లక్ష్యం:

మళ్లీ పాత రోజుల్లోలాగే 10-15 ఏళ్ల క్రితం ఎలాంటి కఠిన శిక్షణ పొందేవాడో, ఇప్పుడు అలాగే సాధన చేస్తున్నట్లు సూర్యకుమార్ చెప్పారు. త్వరలో జరగనున్న సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టోర్నమెంట్‌లో ముంబై జట్టుకు నాయకత్వం వహించడమే తన ముందున్న తొలి లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే యువ ఆటగాళ్లు కేవలం ఐపీఎల్ ఒప్పందాలనే తమ అంతిమ లక్ష్యంగా పెట్టుకోవద్దని, భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే ప్రధాన స్వప్నంగా ఉండాలని సూచించారు.రంజీ ట్రోఫీ ప్రారంభ రౌండ్‌కు తన అందుబాటును సరిగ్గా జట్టు ఎంపిక సమయంలో తెలియజేయడంతో ఎంపిక చేయకపోవడంపై సూర్యకుమార్ కొంత అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, ముస్తాక్ అలీ టోర్నీలో మెరుగ్గా రాణిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన బాక్సర్ అంబేకర్ మీతె

భారత్‌కు దక్కిన మరో పతకం!
పురుషుల 50 కేజీల క్వార్టర్ ఫైనల్లో నమీబియా బాక్సర్‌పై తొలి రౌండ్‌లోనే ఆధిపత్య విజయం
నేడు (బుధవారం) జరగనున్న సెమీఫైనల్లో కొలంబియా బాక్సర్‌తో తలపడనున్న మీతె

బలగం టీవీ, క్రీడా విభాగం:

డెకార్ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక యూత్ ఒలింపిక్ గేమ్స్ (Youth Olympic Games) లో భారత యువ బాక్సర్ లైరెన్‌లక్పమ్ అంబేకర్ మీతె (Lairenlakpam Ambekar Meetei) సంచలన ప్రదర్శనతో మెరిసాడు. మంగళవారం (నవంబర్ 10) జరిగిన పురుషుల 50 కేజీల విభాగం క్వార్టర్ ఫైనల్ పోరులో నమీబియాకు చెందిన అబ్రహాం కలెంగాను చిత్తు చేసి సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఈ విజయంతో భారత్‌కు మరొక పతకాన్ని ఖాయం చేశాడు.

మీతె తన ధాటిగా సాగిన పంచ్‌లతో తొలి రౌండ్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. రౌండ్ ప్రారంభమైన కేవలం 1 నిమిషం 57 సెకెన్లలోనే 'రెఫరీ స్టాప్స్ కాంటెస్ట్' (RSC) పద్ధతిలో విజేతగా నిలిచాడు.

సెమీస్‌లో కొలంబియా బాక్సర్‌తో సమరం:

సెమీఫైనల్‌లో ప్రవేశించడం ద్వారా కనీసం కాంస్య పతకాన్ని నిలబెట్టుకున్న మీతె, బుధవారం (నవంబర్ 11) జరగనున్న సెమీఫైనల్ పోరులో కొలంబియాకు చెందిన ఇజ్జోన్ జెఫ్రీ అరేవాలోతో తలపడనున్నాడు.



ఈ యూత్ ఒలింపిక్స్ టోర్నీలో భారత క్రీడాకారులు ఇప్పటివరకు 3 రజతాలు, 5 కాంస్య పతకాలతో మొత్తం 8 పతకాలను సాధించి అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారు. అంబేకర్ మీతె సెమీస్ గెలిచి స్వర్ణం దిశగా అడుగులు వేయాలని క్రీడాభిమానులు కోరుకుంటున్నారు.

నేడు మాల్దీవులతో భారత్ ఢీ.. సెమీస్ బెర్తే లక్ష్యం



సాఫ్ ఛాంపియన్‌షిప్
గ్రూప్-బి చివరి మ్యాచ్‌లో డ్రా సాధించినా సెమీస్‌కు దూసుకెళ్లనున్న డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియా

బలగం టీవీ, క్రీడా విభాగం:

దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (SAFF) ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత ఫుట్‌బాల్ జట్టు బుధవారం (నవంబర్ 11) తమ రెండో మరియు చివరి లీగ్ మ్యాచ్‌లో మాల్దీవులతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో కేవలం 'డ్రా' సాధించినా భారత జట్టు సెమీఫైనల్‌కు అర్హత సాధించడమే కాకుండా గ్రూప్-బి టాపర్‌గా నిలుస్తుంది.

తొలి మ్యాచ్‌లో సుహైల్ భట్ చెలరేగి రెండు గోల్స్ చేయడంతో పాకిస్తాన్‌పై భారత్ 3-2 తేడాతో ఉత్కంఠ విజయం సాధించిన సంగతి తెలిసిందే.

సెమీస్ అర్హత సమీకరణాలు:

ప్రస్తుతం భారత జట్టు +1 గోల్ డిఫరెన్స్‌తో మెరుగైన స్థానంలో ఉంది. మాల్దీవులు తమ తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయి -3 గోల్ డిఫరెన్స్‌తో ఉంది. ఒకవేళ భారత్ ఈ మ్యాచ్‌లో 0-1 తేడాతో ఓడిపోయినా కూడా మెరుగైన గోల్ డిఫరెన్స్ ఆధారంగా సెమీఫైనల్ చేరుకుంటుంది. అయితే, 9 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్ భారీ తేడాతో ఓటమిని తప్పించుకుని విజయాన్నే లక్ష్యంగా పెట్టుకుంది.

యువ రక్తం - కోచ్ మూసా మార్గదర్శకత్వం:

ప్రధాన భారత జట్టు ఈ వారాంతంలో న్యూజిలాండ్‌తో రెండు అంతర్జాతీయ ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడనుండటంతో, ఈ సాఫ్ టోర్నీ కోసం భారత్ అండర్-23 కోచ్ నౌషాద్ మూసా పర్యవేక్షణలో ద్వితీయ శ్రేణి (Second string) జట్టును రంగంలోకి దించింది.

పాకిస్తాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 90వ నిమిషం వరకు 3-0తో ఆధిక్యంలో ఉన్న భారత్, ఇంజ్యూరీ టైమ్‌లో రెండు గోల్స్ సమర్పించుకోవడంపై కోచ్ మూసా దృష్టి సారించారు. "ఆఖరి నిమిషాల్లో దృష్టి సడలడం వల్ల రెండు గోల్స్ ఇవ్వాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో డిఫెన్స్ సమన్వయం, కంట్రోల్ మరింత మెరుగుపరుచుకుని పక్కా ప్రణాళికతో విజయం సాధిస్తాం" అని నౌషాద్ మూసా తెలిపారు.

ఇటాలియా టీ10 లీగ్‌లో 'యూనివర్స్ బాస్'

'వెనిస్ లైవ్‌వైర్స్' తరపున బరిలోకి దిగనున్న క్రిస్ గేల్!


బలగం టీవీ, క్రీడా విభాగం:

వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్, 'యూనివర్స్ బాస్' క్రిస్ గేల్ (Chris Gayle) టీ20/టీ10 అభిమానులకు మళ్లీ ఊపు తెచ్చేందుకు సిద్ధమయ్యాడు. త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మక 'ఇటాలియా టీ10 లీగ్' (Italia T10 League) లో 'వెనిస్ లైవ్‌వైర్స్' (Venice Livewires) ఫ్రాంచైజీ తరపున ఆడేందుకు గేల్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. మంగళవారం (నవంబర్ 10) ఈ విషయాన్ని జట్టు యాజమాన్యం అధికారికంగా వెల్లడించింది.

గేల్ రాకతో లీగ్‌కే కాకుండా వెనిస్ లైవ్‌వైర్స్ జట్టుకు గ్లోబల్ స్థాయిలో విపరీతమైన క్రేజ్, స్టార్ పవర్ లభించనుంది.

ఇటలీ అభిమానులను అలరిస్తా – క్రిస్ గేల్:

ఈ భాగస్వామ్యంపై క్రిస్ గేల్ స్పందిస్తూ.. "ఇటాలియా టీ10 లీగ్‌లో వెనిస్ లైవ్‌వైర్స్ జట్టులో భాగం కావడం చాలా ఉత్సాహంగా ఉంది. టీ10 ఫార్మాట్ ఎంతో వేగవంతమైనది, అలరించేది. ఇటలీలోని క్రికెట్ అభిమానులను నా బ్యాటింగ్‌తో అలరించడానికి మరియు ఈ ప్రయాణంలో పాలుపంచుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని తెలిపాడు.



ఎంఎస్కే ప్రసాద్, మోహిత్‌ల ఆనందం:

వెనిస్ లైవ్‌వైర్స్ టీమ్ డైరెక్టర్, భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎం.ఎస్.కె. ప్రసాద్ (MSK Prasad) మాట్లాడుతూ.. "అంతర్జాతీయ స్థాయిలో క్రిస్ గేల్‌కు ఉన్న అనుభవం, ఆట పట్ల ఉన్న అవగాహన మా జట్టుకు కొండంత బలాన్ని ఇస్తాయి. అతడిని జట్టులోకి ఆహ్వానించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు.

క్రిస్ గేల్ వంటి గ్లోబల్ ఐకాన్ తమ జట్టుతో జతకట్టడం గర్వకారణమని ఫ్రాంచైజీ చైర్మన్ మోహిత్ తెలిపారు. లీగ్‌లో బలమైన ముద్ర వేసేందుకు లైవ్‌వైర్స్ యాజమాన్యం దిగ్గజ అంతర్జాతీయ ఆటగాళ్లను తమ జట్టులోకి సేకరిస్తోంది.

పవన్ కళ్యాణ్- అన్నా లెజినోవా వైవాహిక బంధంపై చర్చ..

ఆమె ఆస్తులు రూ.1,800 కోట్లా..!



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. పవన్ కళ్యాణ్, ఆయన భార్య అన్నా లెజినోవా తమ 13 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలికిన విషయం తెలిసిందే. పరస్పర అంగీకారం, గౌరవంతో విడిపోవాలని తాము నిర్ణయించుకున్నరు. భార్యాభర్తలుగా తమ ప్రయాణం ముగిసినప్పటికీ మంచి స్నేహితులుగా కొనసాగుతామని పేర్కొన్నారు. ఈ విషయం ప్రతి ఒక్కరిని షాక్‌కి గురి చేసింది. ఇక ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్, అన్నా లెజినోవా 2013 సెప్టెంబర్‌లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరూ తమ వ్యక్తిగత జీవితాన్ని ఎక్కువగా మీడియాకు దూరంగానే ఉంచుతూ వచ్చారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒక కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ కాగా, కుమార్తె కూడా ఉంది.అయితే ఈ ఇద్దరూ తమ వైవాహిక బంధం విషయంలో పరస్పర అంగీకారంతో విడిపోగా, ఈ క్రమంలోనే పిల్లల భవిష్యత్తు, సంతోషం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే విడాకుల ప్రక్రియ పూర్తయిందా? లేక విడిపోవాలనే నిర్ణయానికి మాత్రమే వచ్చారా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. అన్నా లెజినోవా రష్యాకు చెందినవారు. 1980 లో జన్మించిన ఆమె మోడల్‌గా, నటిగా గుర్తింపు పొందారు. పవన్ కళ్యాణ్‌తో పరిచయం కాకముందు ఆమె మోడలింగ్, నటన రంగాల్లో పనిచేశారు. 2011లో విడుదలైన పవన్ కళ్యాణ్ చిత్రం 'తీన్ మార్' షూటింగ్ సమయంలో వీరిద్దరికీ పరిచయం ఏర్పడింది. ఈ సినిమాలో అన్నా ఓ చిన్న పాత్రలో కనిపించారు.షూటింగ్ సమయంలో ఏర్పడిన పరిచయం క్రమంగా ప్రేమగా మారింది. దీంతో 2013 సెప్టెంబర్‌లో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి పవన్ కళ్యాణ్ కుటుంబ జీవితంలో అన్నా కీలక భాగంగా ఉన్నారు. అన్నా లెజినోవా గురించి మరో ఆసక్తికరమైన విషయం ఆమె విద్య, వ్యాపార రంగాల్లో సాధించిన గుర్తింపు. ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం, ఆమె 2024లో సింగపూర్‌లోని నేషనల్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని పొందినట్లు సమాచారం. అంతేకాకుండా హాస్పిటాలిటీ రంగంలోనూ ఆమెకు ఆసక్తి ఉందని, సింగపూర్‌లో కొన్ని హోటళ్లతో ఆమెకు సంబంధం ఉందని వార్తలు వెలువడ్డాయి. రష్యా, సింగపూర్‌లలో ఆమెకు సుమారు రూ.1,800 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు కొన్ని కథనాల్లో పేర్కొంటున్నారు. అయితే ఈ ఆస్తుల విలువ, యాజమాన్యానికి సంబంధించి అధికారిక క్లారిటీ అయితే లేదు.

CINEMA

సూర్య రేర్ ఫీట్.. ఒకే ఏడాదిలో మూడు హిట్స్



తమిళ స్టార్ హీరో సూర్యకి మన తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉన్న సంగతి తెలిసిందే. తమిళ్ తర్వాత తను తెలుగు మార్కెట్ పైనే ఎక్కువ ఫోకస్ చేసి దాదాపు తన సినిమాలు అన్నీ విడు దల చేసారు. అయితే సూర్య ఇచ్చిన మాస్ కంబ్యాక్ ని మాత్రం ఈ మధ్య కాలంలో ఎవరూ ఇవ్వలేదని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. కంగువా, రెట్రో లాం టి భారీ డిజాస్టర్స్ తర్వాత సింగిల్ ఏడాదిలో సూర్య మూడు వరుస హిట్స్ కొట్టి మాసివ్ కంబ్యాక్ ఇచ్చారు. అయితే ఇదో రేర్ ఫీట్ అయితే దీనికి మించి మరో రేర్ ఫీట్ ఏమిటంటే తమి ళ్, తెలుగు అలాగే మల యాళం మూడు ఇండస్ట్రీలకి చెందిన దర్శకులతో సినిమాలు చేసి ఒకదాన్ని మించి ఒక హిట్ కొట్టడం మాత్రం బహుశా ఒక్క ఏడాదిలో సూర్యకి మాత్రమే చెల్లింది అని చెప్పవచ్చు. ఒకే ఏడాదిలో మూడు హిట్లు పైగా మూడు ఇండస్ట్రీ లకి చెందిన వారితో కొట్టడం అనేది గ్రేట్.. ఇక నెక్స్ట్ సూర్య సినిమాలు ఎలా ఉంటాయో చూడాలి.

సుకుమార్ బ్యానర్ లో స్టార్ బాయ్..



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ కూడా ఒకరు. రీసెంట్ గాన్ మహేంద్ర గిరి వారాహి సినిమాలో కీలక పాత్రలో కనిపించి మెప్పించిన సిద్ధు ఇప్పుడు సాలిడ్ లైనప్ ని సిద్ధం చేసుకుంటున్నట్టు పలు వార్తలు బయటకి వచ్చాయి. ఈసారి లాక్ చేసిన ప్రాజెక్ట్ తో మాత్రం డెఫినెట్ గా హిట్ కొట్టేసినట్టే అనుకోవచ్చు.ఎందుకంటే ఈసారి తన కెరీర్ పదవ చిత్రాన్ని వరుస హిట్స్ తో దూసుకెళ్లే ప్రముఖ నిర్మాణ సంస్థలు సుకుమార్ రైటింగ్స్ అలాగే బన్నీ వాసు ల కలయికలో ఇప్పుడు అధికారికంగా అనౌన్స్ అయ్యిపోయింది. అలాగే రేపే సినిమా ముహూర్త కార్యక్రమాలతో కూడా ఆరంభం కానున్నట్టు క్లారిటీ ఇచ్చేసారు.ఇది మాత్రం ఓ సాలిడ్ కాంబినేషన్ అని చెప్పొచ్చు. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ లో దర్శకులు వర్మ్ కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాగే గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో కూడా కంటెంట్ తో మంచి సినిమాలు అందించారు. సో ఈ కలయికలో మరో హిట్ సినిమా చూడొచ్చు. ఇక దీనికి సంబంధించి మరిన్ని డీటెయిల్స్ బయటకి రావాల్సి ఉంది.

పాపులర్ నిర్మాణ సంస్థతో దుల్కర్ మరో తెలుగు ప్రాజెక్ట్!?



మోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన లేటెస్ట్ తెలుగు సినిమా ఆకాశంలో ఒక తార రిలీ జ్ కి రాబోతున్న సంగతి తెలిసిందే. మిగతా భాష ల్లో మాత్రమే కాకుండా తెలుగులో కూడా దుల్కర్ మంచి మార్కెట్ ని సెట్ చేసుకున్నాడు. అలానే తెలుగులో మరిన్ని సిని మాలు తన లైనప్ లో పెట్టుకున్నాడుఅయితే లైనప్ లో లేటెస్ట్ గా పాపులర్ నిర్మాణ సంస్థలో ఓ ప్రాజెక్ట్ ని ఓకే చేసిన ట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సినీ వర్గాలు సమాచారం ప్రకారం దిగ్గజ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో దుల్కర్ ఓ సినిమా చేసేం దుకు అంగీకరించినట్టు తెలుస్తోంది. దీనితో ఈ ప్రాజెక్ట్ పై మంచి ఆసక్తి నెలకొంది. ఇక దర్శకుడు, హీరోయిన్ సంగీత దర్శ కుడు ఎవరు అనేవి ఇం కా రివీల్ కావాల్సి ఉంది.

విదేశాల్లోనూ 'రామాయణ్' బాక్సాఫీస్ ర్యాంపేజ్



రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీష్ తివారి రూపొందించిన ప్రతిష్టాత్మక పౌరాణిక చిత్రం 'రామాయణ్' దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద కూడా భారీ వసూళ్లతో దూసుకుపోతోంది.ఈ సినిమా తొలి నాలుగు రోజుల వీకెండ్‌లోనే విదేశీ మార్కెట్ల నుంచి 24.35 మిలియన్ డాలర్లు రాబట్టింది. భారతీయ సినిమాల్లో 'పఠాన్' (26 మిలియన్ డాలర్లు) తర్వాత ఓవర్‌సీస్ ఓపెనింగ్ వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో చిత్రంగా నిలిచింది. అయితే 'పఠాన్' ఐదు రోజుల విస్తృత వీకెండ్‌తో ఆ మైలురాయిని చేరుకోగా, 'రామాయణ్' కేవలం నాలుగు రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు నమోదు చేయడం విశేషం.'బాహుబలి 2' రికార్డును అధిగమించిన వసూళ్లు.సాధారణంగా వర్కింగ్ డే అయిన సోమవారం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వేగం తగ్గడం సహజం. కానీ 'రామాయణ్' ఓవర్‌సీస్‌లో మొదటి సోమవారం నాడే సుమారు 3.75 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. గతంలో ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలోని 'బాహుబలి: ది కన్‌క్లూజన్' తొలి సోమవారం 2.5 మిలియన్ డాలర్లతో నెలకొల్పిన రికార్డును 'రామాయణ్' అధిగమించింది. దీంతో విదేశీ మార్కెట్లలో ఫస్ట్ మండే అత్యధిక వసూళ్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగా నిలిచింది.ఐదు రోజుల్లో ఈ చిత్రం అంతర్జాతీయంగా మొత్తం 28.1 మిలియన్ డాలర్ల గ్రాస్ (సుమారు రూ. 263 కోట్లకు పైగా) సొంతం చేసుకుంది. ఇంకా అనేక కీలక దేశాల్లో ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అంతర్జాతీయ పంపిణీ భాగస్వామి సోనీ సంస్థ దశలవారీగా ప్రతి వారం కొత్త దేశాల్లో చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. రాబోయే రోజుల్లో మరిన్ని భూభాగాల్లో విడుదలవుతున్న నేపథ్యంలో ఈ చిత్రం మరిన్ని రికార్డులు సాధించే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

'లిటిల్ హార్ట్స్' ఫేమ్ మౌళి కొత్త సినిమా..

'దొంగ నా కొడుకు' ట్రైలర్ రిలీజ్

'లిటిల్ హార్ట్స్' చిత్రంతో యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న నటుడు మౌళి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా క్రైమ్ కామెడీ సినిమా 'దొంగ నా కొడుకు' (ణచీఖ). ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీను కంబాల దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేయగా, ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా పెరిగాయి.ఈ చిత్రంలో మౌళి క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటుపడి, తల్లి దండ్రుల డబ్బులు పోగొట్టే ఒక బాధ్యత లేని యువకుడిగా కనిపించనున్నాడు. హీరోయిన్ సుస్మితా శెట్టిని డబ్బుల కోసం ఇబ్బంది పెట్టడం, ఆమె ఇచ్చిన బంగారు రింగ్స్‌ను సైతం తాకట్టు పెట్టే పరిస్థితులకు దారితీసే సరదా సన్నివేశాలతో ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది. అప్పులొది లించుకోవడానికి, సులభంగా డబ్బు సంపాదించడానికి అతను చేసే పిచ్చి ప్రయత్నాలు, అనుకోకుండా ఒక జ్యువెల్లరీ షాప్ రాబరీ ప్లాన్ చేయడం.. చివరికి ఆ దొంగతనం కాస్తా ఎలాంటి గందరగోళానికి దారితీసిందనే అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో అలీ, రఘుబాబు, సుదర్శన్, రాజిత తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తూ అలరించనున్నారు. మాస్ అండ్ చిల్లర్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమా నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



సూర్య 'సీన్' సినిమాపై మహేశ్‌బాబు ప్రశంసలు!



సూర్య హీరోగా జితూ మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా క్రైమ్ కామెడీ చిత్రం 'సీన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయంతో దూసుకుపోతోంది. నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకు పైగా వసూళ్లను సాధించి అద్భుతమైన రికార్డులను సృష్టించింది. ఈ చిత్రంలో సూర్య పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా నటించి ప్రేక్షకులను కట్టిపడేశారు.అయితే సినిమా చూసిన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు సోషల్ మీడియా వేదికగా ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించారు. 'సీన్' సినిమా అద్భుతంగా ఉందని, ఎంతో కూల్‌గా, తెలివిగా, సరదాగా సాగిపోయిందని ఆయన కొనియాడారు. సూర్య తన పాత్రలో అసాధారణ నటన కనబరిచారని, నజ్రియా మరియు నస్లేన్ తమ నటనతో ఆకట్టుకున్నారని తెలిపారు. దర్శకుడు జితూ మాధవన్ రాసిన విధానం, తెరకెక్కించిన తీరు చాలా బాగున్నాయని, ప్రతి విభాగం సినిమాకు హైలైట్‌గా నిలిచిందని మహేశ్‌బాబు ప్రశంసించారు.ప్రతిఒక్కరూకచ్చితంగాచూడాల్సిన చిత్రాలలో 'సీన్' ఒకటని ఆయన పేర్కొన్నారు.